


Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

పాఠకులకు ప్రకటనకర్తలకు, దసరా శుభాకాంక్షలు
పండుగ సందర్భంగా శనివారం మా కార్యాలయానికి సెలవు
ఆదివారం సంచిక వెలువడదు
పునర్దర్శనం సోమవారం
ఊల్లోజు శ్రీనివాస్, మేనేజింగ్ డైరెక్టర్

epaper.telanganaveena.com | సంపుటి :2 | సంచిక: 21 | హైదరాబాద్ | 12 శనివారం, అక్టోబర్ 2024 | పేజీలు: 8 | రూ.3/-




## డిఎస్పీగా క్రికెట్ సిరాజ్

### నియామక పత్రం అందచేసిన డిజిపి

**హైదరాబాదీ,అక్టోబర్ 11(తెలంగాణ వీణ):**

టీమిండియా క్రికెటర్ మహ్మద్ సిరాజ్‌కు ఇంటి స్థలం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఆగస్టు నెలలో జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 78లో 600 చదరపు గజాల స్థలాన్ని సిరాజ్‌కు కేటాయిస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా సిరాజ్‌కు డీఎస్పీ పోస్టు కేటాయించారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ జితేందర్ సిరాజ్‌కు డీఎస్పీ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖకు సిరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతర్జాతీయ క్రికెట్ భారత దేశానికి, మన తెలంగాణకు గొప్ప పేరు, గౌరవాన్ని తెచ్చాడంటూ మొహమ్మద్ సిరాజ్‌ను సీఎం అభినందించారు. టీ20 వరల్డ్ కప్‌ను గెలిచిన అనంతరం హైదరాబాద్‌కు చేరిన సిరాజ్ మంగళవారం ఉదయం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సిరాజ్‌ను సీఎం ఘనంగా సన్మానించారు. సిరాజ్ అంతర్జాతీయ క్రికెట్‌లో తన అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తున్నాడని, అందుకే ఈ రోజు అత్యున్నత స్థాయి క్రికెటర్లలో ఒకడిగా పేరు సంపాధించాడని సీఎం ప్రశంసించారు.భారత ప్లేయర్‌గా ఏడేండ్లుగా సేవలు అందిస్తుండటమేకాక, ఐసీసీ టీ20 వరల్డ్ కప్ టీమిండియా గెలుపు బృందంలో సిరాజ్ ఉన్నారు. ఆ తర్వాత హైదరాబాద్‌లో అడుగుపెట్టిన సిరాజ్‌కు హైదరాబాద్‌లో క్రికెట్ అభిమానులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సిరాజ్‌ను సన్మానించింది.

## నోబెల్ శాంతి బహుమతికి జపాన్‌కు చెందిన నిహాన్ హిడాంక్యో సంస్థ ఎంపిక

**స్టాక్‌హోం,అక్టోబర్11(తెలంగాణ వీణ):**

ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ శాంతి బహుమతి -2024 జపాన్‌కు చెందిన నిహాన్ హిడాంక్యో సంస్థను వరించింది. జపాన్‌లోని హిరోషిమా, నాగసాకిల్లో అణుదాడి నుంచి బయటపడిన బాధితుల పక్షాన ఈ సంస్థ పోరాడుతోంది. ప్రపంచాన్ని అణ్వాయుధ రహితంగా మార్చేందుకు కృషి చేస్తుండడంతోపాటు బాధితుల జీవితగాథల్ని ఉదహరిస్తూ మరోసారి అణ్వాయుధాలను వాడకుండా ప్రయత్నాలు చేస్తున్నందుకు ఈ ప్రతిష్టాత్మక పురస్కారం దక్కింది. హిరోషిమా, నాగసాకి అణుబాంబు నుంచి ప్రాణాలతో బయటపడిన వారు శారీరక సమస్యలు, విషాద జ్ఞాపకాలతో జీవిస్తున్నప్పటికీ వారిని గౌరవించాలని భావిస్తున్నాం. శాంతి, విశ్వాసం పెంపొందించడానికి వారి విలువైన అనుభవాలను ఉపయోగించుకునేందుకు శాంతి బహుమతిని ఇవ్వాలని నిర్ణయించాం' అని నోబెల్ బృందం పేర్కొంది. జపాన్ నగరాల్లో అణ్వాయుధాల బారిన పడిన బాధితుల ఉద్యమాన్ని హిబాకుషా గా పేర్కొంటారు. దీనిలో జపాన్‌కు చెందిన 47 రాష్టాల్లో పోరాడుతున్న సంస్థల ప్రతినిధులు ఉన్నారు. మరోవైపు, వైద్య విభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం అక్టోబర్ 14వరకు కొనసాగనుంది. వైద్య, భౌతిక, రసాయన శాస్త్రాలతోపాటు సాహిత్యంలో నోబెల్ గ్రహీతల పేర్లను ఇప్పటికే వెల్లడించగా.. శుక్రవారం నోబెల్ శాంతి బహుమతిని ప్రకటించారు. అక్టోబర్ 14న అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు.

## ఎస్సీ వర్గీకరణకు అడుగు

### జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ నియామకం

**హైదరాబాద్,అక్టోబర్11(తెలంగాణ వీణ):**

రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు సంబంధించి.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. హైకోర్టు విశ్రాంత జడ్జి జస్టిస్ షమీమ్ అక్తర్‌ను కమిషన్ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. 60 రోజుల్లో నివేదిక సమర్పించాలని కమిషన్‌కు ప్రభుత్వం సూచించింది. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా ఎస్సీ కులాల వర్గీకరణ అమలుకు నియమించిన ఏకసభ్య కమిషన్ 60 రోజుల్లోనే నివేదిక ఇవ్వాలని, ఆ తర్వాతే ఉద్యోగ నియామకాలకు సంబంధించి కొత్త నోటిఫికేషన్లు వేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉపకులాల వారీగా ఎస్సీల వెనుకబాటుతనాన్ని కమిషన్ అధ్యయనం చేయనుంది. ఎస్సీ వర్గీకరణ కోసం 2011 జనాభా లెకలను పరిగణనలోకి తీసుకొని, ఏకసభ్య కమిషన్ 60 రోజుల్లో నివేదిక సమర్పించాలని గడువు నిర్దేశిరచారు. కమిషన్‌కు అవసరమైన సమాచారాన్ని అన్ని విభాగాల నుంచి అందేలా చూడాలని సీఎస్‌కు సూచించారు. మంత్రివర్గ ఉప సంఘానికి అందిన వినతులపైనా సమావేశంలో చర్చించడంతో పాటు, వాటన్నింటినీ ఏకసభ్య కమిషన్‌కు అందించాలని నిర్ణయించారు. క్షేత్రస్థాయి నుంచి విజ్ఞప్తులు, ఫిర్యాదుల స్వీకరణకు ఉమ్మడి పది జిల్లాల్లో ఒకోరోజు పర్యటించేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు.

# పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు విస్మరించారు

■ 5వేల పాఠశాలలను మూసేసిన ఘనుడు కెసిఆర్ ■ లక్షల కోట్లు అప్పులు చేసినా..టీచర్ల నియామకం చేపట్టలే
■ అందరికీ సమాన విద్యా అందించాలన్నదే సర్కార్ లక్ష్యం ■ కొందుర్గు గురుకుల స్కూల్ శంకుస్థాపనలో సిఎం రేవంత్ రెడ్డి



2 లో



## మూసీ మురికిని ఏం చేస్తారు

-మూసీలో ఉన్నవారంతా పేదలే-వారికి అండగా బిజెపి ఉంటుంది

-370 ఆర్టికల్ ముగిసిన చరిత్ర-మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్ 11(తెలంగాణ వీణ):**

మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదోళ్ల ఇళ్లు కూల్చడాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మరోసారి ఖండించారు. వారికి బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ప్రజలు ఎంతో కష్టపడి చిన్నచిన్న స్థలాలు కొనుక్కున్నారని, వారికి ప్రభుత్వమే అన్నీ అనుమతులు ఇచ్చి ఇప్పుడు కూలుస్తామని చెప్పడం దారుణమని ఆయన అన్నారు. కూల్చివేతలు అంత ఈజీ కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే స్వయంగా మూసీ ప్రాంతంలో పర్యటించి ప్రజలను ఒప్పించాలని డిమాండ్ చేశారు. మూసీ రిటర్నింగ్ వాల్ నిర్మించి కూడా సుందరీకరణ చేయెచ్చని కేంద్ర

మిగతా 2 లో

## కులమతాలకు అతీతంగా అందరికీ విద్య

విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు

ప్రపంచంతో పోటీపడే విధంగా తీర్చిదిద్దే లక్ష్యం

లక్ష్మీపురంలో గురుకులానికి శంకుస్థాపనలో భట్టి



2 లో

## జిఎస్టీ స్కామ్‌లో ఇడి రంగ ప్రవేశం

### మాజీ సిఎస్ సోమేశ్, తదితరులపై అనుమానం

**హైదరాబాద్,అక్టోబర్ 11(తెలంగాణ వీణ):**

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన జీఎస్టీ స్కాం కేసులోకి ఈడీ రంగంప్రవేశం చేసింది. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన జీఎస్టీ స్కామ్ పై ఈడీ కేసు నమోదు చేసింది. జీఎస్టీ చెల్లింపుల్లో రూ.46 కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈసీఐఆర్ నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించింది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్, ఐజీఎస్టీ, సెస్ తదితరాలకు సంబంధించి చోటు చేసుకున్న ఈ గోల్‌మాల్‌లో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు నిందితులుగా ఉన్నట్టు తేలింది. సోమేశ్ కుమార్ కనుసన్నల్లోనే స్కాం జరిగినట్టు పోలీసులు భావిస్తున్నారు. ఈడీ విచారణలో ఎవరెవరు బయటికి వస్తారన్నది ఆసక్తికరంగా మారింది.త ప్రభుత్వ హయాంలో బోగస్ ఇన్వాయిస్‌లను సృష్టించి, పెద్ద ఎత్తున ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ ను క్లెయిమ్ చేసినట్లు వాణిజ్య పన్నుల శాఖ ఆడిట్‌లో గుర్తించింది. ఈ కేసులో వస్తువులు సరఫరా చేయకపోయినా బోగస్ ఇన్వాయిస్ లను సృష్టించారని అధికారులు గుర్తించారు. 70 కంపెనీల ఐజీఎస్టీ చెల్లింపుల్లో భారీగా అవకతవకలకు పాల్పడడమే కాకుండా ఐజీఎస్టీ కింద రూ.1000 కోట్ల మేర అక్రమంగా ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ బదిలీ చేసినట్లు రాష్ట్ర వాణిజ్యపన్నుల శాఖ ఆడిట్లో తేలింది. దీనిపై ఆ శాఖ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్రాథమికగా విచారించిన సీసీఎస్ పోలీసులు ఏడుగురిపై కేసు నమోదు చేశారు. వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ ఎస్‌వీ కాశీ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ ఏ శివరామప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్

వివరాలు 2లో

## కులగణనపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్,అక్టోబర్11 (తెలంగాణ వీణ):**

తెలంగాణలో సమగ్ర కులగణనపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేయనున్నట్లు జీవోలో పేర్కొన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై సర్వే చేయనున్నట్లు ఉత్తర్వుల్లో సీఎస్ శాంతికుమారి వెల్లడించారు. సర్వే బాధ్యత ప్రణాళికశాఖకు అప్పగించారు. 60 రోజుల్లో సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు.

## నిరుద్యోగులకు ప్రభుత్వం దసరా కానుక

### ఆరోగ్య శాఖలో మరో 371 పోస్టులకు నోటిఫికేషన్

2

## దసరా శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్

### ప్రజలకు కెసిఆర్ శుభాకాంక్షలు

**హైదరాబాద్,అక్టోబర్11(తెలంగాణ వీణ):**



దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశవ్యాప్తంగా

వివరాలు 2లో

## టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా నోయల్ టాటా

### బోర్డు ఏకగ్రీవ నిర్ణయంతో ఊహాగానాలకు చెక్

**ముంబై,అక్టోబర్ 11(తెలంగాణ వీణ):**

టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా నోయల్ టాటా నియమితులయ్యారు. రతన్ టాటా తుదిశ్వాస విడిచిన నేపథ్యంలో ఆయన వారసుడిగా నోయల్ టాటాను ఎంపిక

వివరాలు 3లో



Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## పండగల్లో దసరాకు విశిష్ట స్థానం !

దసరా హిందువుల ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిదీ రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు విజయ దశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతిదేవికి, తరువాతి మూడు రోజుల లక్ష్మీ దేవికి, తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యముగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారు. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున రావణ వధ, జమ్మి ఆకుల పూజా చేయటం రివాజు. జగన్మాత అయిన దుర్గాదేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషంతో పండగ జరుపుకున్నారు. అదే విజయ దశమి. హిందువులు జరుపుకునే పండగలలో దసరా పండగకు విశిష్ట స్థానం ఉంది. ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో మొదటి తొమ్మిది రోజులను దసరా నవరాత్రులు, దేవీ నవరాత్రులు లేక శరన్నవరాత్రులు అని అంటారు. ఈ దసరా ఉత్సవాన్ని నవరాత్రులుగా తొమ్మిది రోజులు పాటు జరుపుకుని.. 10వ రోజున దసరా లేదా విజయదశమిగా జరుపు కుంటారు. ఈ తొమ్మిది రోజులు శక్తిస్వరూపిణి అయిన దుర్గాదేవి అవతారాలను అంటే నవదుర్గలను అత్యంత భక్తీ శ్రద్ధలతో పూజిస్తారు. ఈ దేవీ నవరాత్రులలో చివరి మూడు రోజులు, దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిగా జరుపుకుంటూ విద్యార్థులు పుస్తకాలూ, పెన్నులను పూజిస్తే, శ్రామికులు తమ పనిముట్లను పూజిస్తారు. ఇక క్షత్రియులు ఆయుధ పూజ చేసి.. అమ్మవారి కృపకు పాత్రులవుతారు. దుర్గాదేవి మహిషాసురమర్ధనిగా అవతరించి రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించింది. అంతేకాదు రాముడు రావణ సంహారం చేసింది దసరనే.. కనుక పూర్వం రాజులు తమ దండయాత్రకు దసరా పండగానే శుభ ముహూర్తంగా ఎంచుకునే వారని తెలుస్తోంది. దేవీ పూజ ప్రాధాన్యత ఈశాన్య భారతదేశంలో హెచ్చుగా ఉంటుంది. దైత్యవంశానికి ఆశాదీపంలా జన్మించిన 'మహిషా సురుడు' తన ఆంతరంగిక మిత్రులతో, సచివులతో సమాలోచన చేసి, మరణంలేని జీవనం కోసం మేరుపర్వతశిఖరం చేరి బ్రహ్మదేవుని గూర్చి ఘోరతపస్సు ప్రారంభించాడు. కాలం కదలికలో అనేక వేల సంవత్సరాలు కదిలి వెళ్లిపోయాయి. మహిషాసురుని అచంచల తపస్సుకు సంతసించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై, 'మహిషా సురా.., ఇంక తపస్సు చాలించి ఏ వరం కావాలో కోరుకో' అన్నాడు.' పితామహా., నేను అమరుణ్ణి కావాలి. నాకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించు' అని కోరాడు మహిషాసురుడు. అప్పుడు బ్రహ్మదేవుడు 'మహిషాసురా..పుట్టిన ప్రాణి గిట్టక తప్పదు.., గిట్టిన ప్రాణి మరల పుట్టక తప్పదు. జననమరణాలు సకలప్రాణికోటికి సహజ ధర్మాలు. మహాసముద్రాలకూ, మహాపర్వతాలకూ కూడా ఏదో ఒక సమయంలో వినాశం తప్పదు. ప్రకృతివిరుద్ధమైన నీ కోరిక తీర్చుట అసంభవం. కనుక,నీ మరణానికి మృత్యువుకు ఒక మార్గం విడిచిపెట్టి, మరే వరమైనా కోరుకో' అన్నాడు. అప్పుడు మహిషా సురుడు 'విధాతా..అల్పమైన కోరికలకు ఈ మహిషాసురుడు ఆశపడడు. సరే.. ఆడది నా దృష్టిలో అబల..ఆమెవల్ల నాకే ప్రమాదమూ రాదు. కనుక.,పురుషుడి చేతిలో నాకు మరణం రాకుండా వరం అనుగ్రహించు' అని కోరాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని మహిషాసురునికి అను గ్రహించి అంతర్ధాన మయ్యాడు. బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితు డైన మహిషాసురుడు దేవతలతో ఘోరమైన యుద్ధము చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేపట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశ వంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువులుగా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమ వంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన పోరు సల్పింది. మహిషా సురుని తరపున పోరు సల్పుతున్న ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురు నితో అమ్మ తలపడినది. ఈ యుద్ధములో ఆదేవి వాహనమైన సింహమూ శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిషి రూపము, సింహరూపము, మానవ రూపముతో భీకరముగా పోరి చివరకు తిరిగి మహిషిరూపములో దేవిచేతిలో హతుడైనాడు. ఈ విధంగా అప్పటి నుండి మహిషుని సంహరించిన దినము కాబట్టి మహిషాసుర మర్ధనిని కొలిచే దసరా పర్వదినంగా ప్రజలచే కొనియాడబడింది. ఉత్తరభారతంలో దసరాను రావణ దహనంగా నిర్వహిస్తారు. దక్షిణాన శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపుగా నిర్వహిస్తారు. ఇలా ఒక్కోచోట ఒక్కో విధంగా అమ్మవారిని పూజించడం ఆనవాయితీగా వస్తోంది.

# పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు విస్మరించారు

మొదటి పేజీ తరువాయి

**రంగారెడ్డి,అక్టోబర్ 11 (తెలంగాణ వీణ):**

తెలంగాణలో ఉన్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వైద్య సదుపాయాలను మెరుగు పరిచి ఆరోగ్య తెలంగాణను ఆవిష్కరిస్తామన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పు చేయడమే గాకుండా విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. దాదాపు ఐదువేల పాఠశాలలను మూసేసిందని అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గులో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి సీఎం రేంవత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఒక్కో స్కూల్ భవనాన్ని రూ.150 కోట్లతో 25 ఎకరాల్లో నిర్మిస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా కొందుర్గులో ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. చదువుకున్న విద్యార్థుల కొలువుల గురించి కేసీఆర్ ఎప్పుడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. పేదలంతా గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ బతకాలని కేసీఆర్ భావించారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అందరి పార్టీ, ఇది పేదల ప్రభుత్వం. లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు సున్నా సీట్లు వచ్చినా.. వారి ఆలోచనా విధానం మారలేదు. కేసీఆర్ గురుకుల పాఠశాలలకు ఎక్కడా సరైన భవనాలు నిర్మించలేదు. పేద విద్యార్థులు, చదువుకునే బడులు, హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను పట్టించుకోలేదు. భారాసకు మాత్రం 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు నిర్మించుకున్నారు. చదువుకునే విద్యార్థులను కూడా కేసీఆర్ కులాల వారీగా విభజించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ వేర్వేరుగా గురుకులాలు పెట్టారు. గత ప్రభుత్వం 5వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసింది. దీంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారు. కొన్నేళ్లుగా బదిలీలు, పదోన్నతులు లేక పోవడంతో టీచర్లలో అసహనం ఏర్పడింది. ఈ ప్రభుత్వం 21వేల మంది టీచర్లకు పదోన్నతులు ఇచ్చి ఒక నమ్మకం కలిగించిందని సీఎం వివరించారు. ఇదిలావుంటే ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాన్ని ఆర్‌ఎస్ ప్రవీణ్ ఎందుకు తప్పుపడుతున్నారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో చేరగానే ఆర్‌ఎస్ ప్రవీణ్ ఆలోచన విధానం మారిందని రేవంత్ అన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఇంకా బానిసలుగానే బతకాలని భావిస్తున్నారా అని సీఎం నిలదీశారు. పదేండ్లలో బర్రెలు, గొర్రెలు ఇచ్చాడే తప్ప మంచి చదువు ఇచ్చారా అని సీఎం ప్రశ్నించారు. విద్యా వ్యవస్థలో మార్పులపై ఎంతో ఆలోచించామని, నిపుణులు, మేధావులతో ఎంతో చర్చించానని సీఎం చెప్పారు. మేధావులతో చర్చించాకే ఈ స్కూళ్ల నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందిస్తామని, విద్యా ప్రమాణాలు పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 5 వేల ప్రభుత్వ స్కూళ్లను మూసివే సిందని, పేదలను విద్యకు దూరం చేయాలని బీఆర్ఎస్ కుట్ర పన్నిందని సీఎం ఆరోపించారు. ఎలాంటి వివాదం లేకుండా టీచర్ల బదిలీలు చేపట్టామని, అర్హులైన టీచర్లందరికీ ప్రమోషన్లు, బదిలీలు చేశామని డీఎస్సీ నియామకాలను గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్ కోసమే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకొచ్చినట్లు సీఎం రేవంత్ రెడ్డి వివరిం చారు. బుర్రా వెంకటేశం లాంటి వ్యక్తులు రెసిడెన్షియల్ స్కూళ్లలోనే చదివారని గుర్తుచేశారు. రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్ పాఠశాలలను బాగు చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. పదేండ్లలో కేసీఆర్ రూ.7 లక్షల కోట్లు అప్పు చేశారని, రెసిడెన్షియల్ స్కూళ్లలో మౌలిక వసతులు కల్పించాలనే కనీస ఆలోచన చేయలేదని కేసీఆర్ పాలనపై సీఎం రేవంత్ మండిపడ్డారు. రేవంత్ సర్కార్ 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. స్థానిక ఎమ్మెల్యే తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ప్రభుత్వం దసరా కానుక

## ఆరోగ్య శాఖలో మరో 371 పోస్టులకు నోటిఫికేషన్

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్,అక్టోబర్11(తెలంగాణ వీణ):**

నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం దసరా కానుక ప్రకటించింది. ఆరోగ్య శాఖలో మరో 371 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. 271 నర్సింగ్ ఆఫీసర్, 99 ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీకి సంబంధించి మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. రేవంత్ సర్కార్ ఇప్పటికే 7,300 పోస్టులను భర్తీ చేసింది. మరో 6,500 పోస్టుల భర్తీ పక్రియ కొనసాగుతోంది. తాజాగా మరో 272 నర్సింగ్ ఆఫీసర్(స్టాఫ్ నర్స్), 99 ఫార్మసిస్ట్(గ్రేడ్ 2) పోస్టుల భర్తీ చేపట్టేందుకు సిద్ధమైంది. ఇందుకు సంబంధించి శుక్రవారం నాడు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. తాజాగా ప్రకటనతో మొత్తం పోస్టుల సంఖ్య 732కు పెరిగింది. అక్టోబర్ 14వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ దరఖాస్తు చేసేందుకు గడువు ఇచ్చింది. నవంబర్ 30వ తేదీన రాత పరీక్ష నిర్వహించ నున్నారు. గత నెలలో విడుదల చేసిన ఫార్మసిస్ట్, నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌కి అనుబంధంగా ఈ నోటిఫికేషన్ విడుదల చేసినట్టు బోర్డు తెలిపింది. గత నెలలో 2,050 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు ఇచ్చిన నోటిఫికేషన్‌కు ఇప్పుడు అదనంగా మరో 272 పోస్టులను జతచేసింది. దీనితో మొత్తం భర్తీ చేయనున్న నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు 2,322కి చేరాయి. ఈ నెల 14లోగా నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాని బోర్డు సూచించింది. నవంబర్ 17న కంప్యూటర్ విధానంలో పరీక్ష నిర్వహించ నున్నట్లు పేర్కొంది. అదేవిధంగా గతంలో ప్రకటించిన 633 ఫార్మసిస్ట్ పోస్టులకు అదనంగా మరో 99 పోస్టులను కలుపుతూ తాజాగా మరో నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో మొత్తం ఫార్మసిస్ట్ పోస్టుల సంఖ్య 732కి చేరింది. ఫార్మసిస్ట్ పోస్టులకు సంబంధించి ఈ నెల 21 వరకు దరఖాస్తులు స్వీకరించి నవంబర్ 30న పరీక్ష నిర్వహిస్తామని బోర్డు ప్రకటించింది.

# జిఎస్టీ స్కామ్‌లో ఇడి రంగ ప్రవేశం

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్,అక్టోబర్ 11(తెలంగాణ వీణ):**

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన జీఎస్టీ స్కాం కేసులోకి ఈడీ రంగంప్రవేశం చేసింది. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన జీఎస్టీ స్కామ్ పై ఈడీ కేసు నమోదు చేసింది. జీఎస్టీ చెల్లింపుల్లో రూ.46 కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈసీఐఆర్ నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించింది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్, ఐజీఎస్టీ, సెస్ తదితరాలకు సంబంధించి చోటు చేసుకున్న ఈ గోల్‌మాల్‌లో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు నిందితులుగా ఉన్నట్టు తేలింది. సోమేశ్ కుమార్ కనుసన్నల్లోనే స్కాం జరిగినట్టు పోలీసులు భావిస్తున్నారు. ఈడీ విచారణలో ఎవరెవరు బయటికి వస్తారన్నది ఆసక్తికరంగా మారింది.త ప్రభుత్వ హయాంలో బోగస్ ఇన్వాయిస్‌లను సృష్టించి, పెద్ద ఎత్తున ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ ను క్లెయిమ్ చేసినట్లు వాణిజ్య పన్నుల శాఖ ఆడిట్‌లో గుర్తించింది. ఈ కేసులో వస్తువులు సరఫరా చేయకపోయినా బోగస్ ఇన్వాయిస్ లను సృష్టించారని అధికారులు గుర్తించారు. 70 కంపెనీల ఐజీఎస్టీ చెల్లింపుల్లో భారీగా అవకతవకలకు పాల్పడడమే కాకుండా ఐజీఎస్టీ కింద రూ.1000 కోట్ల మేర అక్రమంగా ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ బదిలీ చేసినట్లు రాష్ట్ర వాణిజ్యపన్నుల శాఖ ఆడిట్లో తేలింది. దీనిపై ఆ శాఖ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్రాథమికగా విచారించిన సీసీఎస్ పోలీసులు ఏడుగురిపై కేసు నమోదు చేశారు. వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ ఎస్‌వీ కాశీ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ ఏ శివరామప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్

# దసరా శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్

## ప్రజలకు కెసిఆర్ శుభాకాంక్షలు

మొదటి పేజీ తరువాయి

తెలిపారు. దసరా రోజున కుటుంబంలోని సభ్యులందరూ ఒకే చోట చేరి సామూహికంగా సంబురాలు జరుపుకోవడం తెలంగాణ సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలాయ్ బలాయ్ తీసుకోవడం.. పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం.. శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమని సీఎం గుర్తు చేశారు. తెలంగాణకు నిత్య విజయాలు కలిగాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలను ప్రసాదించాలని సీఎం దుర్గామాతను ప్రార్థించారు. అలాగే రాష్ట్ర ప్రజలకు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మనిషి తనలోని చెడు మీద నిత్యం పోరాటం చేస్తూ మంచి దిశగా విజయం సాధించాలనే జీవన తాత్వికతను విజయ దశమి మనకు తెలియజేస్తుందని పేర్కొన్నారు. దసరా రోజు శుభసూచకంగా పాలపిట్టను దర్శించి షమీ వృక్షానికి పూజ చేసి, జమ్మి ఆకును బంగారంలా భావించి పెద్దలకు సమర్పించుకుని వారి ఆశీర్వాదం తీసుకోవడం ఆచారం. తెలంగాణ ప్రజల జీవితాల్లో దసరా పండుగకు ప్రత్యేక స్థానం ఉంది. అలాయ్ బలాయ్ తీసుకుని పరస్పర ప్రేమాభిమానాలను పంచుకోవడం ద్వారా దసరా పండుగ సందర్భంగా ప్రజల నడుమ సామాజిక సామరస్యం ఫరిడవిల్లుతుంది అని కేసీఆర్ తెలిపారు.

# మూసీ మురికిని ఏం చేస్తారు

మొదటి పేజీ తరువాయి

మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అన్నీ డ్రైనేజీలు మూసీలోనే కలుస్తున్నాయని, కనీసం శుద్ధి జరగకుండా నేరుగా నదిలోనే ముగురునీరు కలుస్తోందని ఆయన చెప్పారు. గంగా నదిపై కేంద్ర ప్రభుత్వం అతి తక్కువ ఖర్చుతో శుద్ధి చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మూసీ సుందరీకరణకు రూ.1.50లక్షల కోట్లు అవసరం లేదని స్పష్టం చేశారు. రేస్ కోర్స్ స్థలం అమ్మేసి మరీ సుందరీకరణ చేయడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ఎ÷-లాన్ లేకుండా ఇళ్లు కూల్చివేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. సీఎం దుందుడుకుగా వ్యవహరిస్తానంటే కుదరదని కేంద మంత్రి హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇలాగే ప్రజలపై బెదిరింపులకు పాల్పడిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రాకు గవర్నర్ చట్టబద్ధత కల్పించడం సాధారణ పక్రియ అని, బాధితులు ఎవరూ భయపడొద్దని చెప్పారు. మూసీ బాధితుల కోసం బీజేపీ పోరాటం చేస్తోందని ఆయన మరోసారి చెప్పుకొచ్చారు. ప్రజలు బలహీనులు కాదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైడ్రా అంటే భూతం కాదని, గతంలోనూ అక్రమ నిర్మాణాలను ప్రభుత్వం కూల్చేదని ఆయన చెప్పారు. అయితే ప్రస్తుతం దాని పేరును మార్చారని, అదే హైడ్రా అని చెప్పారు. హైడ్రా ముందుగా మూసీ నదిలో ఉన్న బస్ డిపో, మెట్రో పిల్లర్స్‌ను కూల్చాలని కేంద్ర మంత్రి డిమాండ్ చేశారు. వాటిని కూల్చకుండా ముందుగా పేదవారి ఇళ్లు ఎలా పడకొడతారంటూ ఆయన ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలోకి వెళ్లి అభిప్రాయాలు తెలుసుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి రావాలని డిమాండ్ చేశారు. మూసీలో కలిసే మురుగునీరు ఏం చేస్తారో ముందు సమాధానం చెప్పాలని సీఎంను డిమాండ్ చేశారు. నగరంలోని అన్ని ప్రాంతాల మురుగు నీరు వచ్చి మూసీలోనే కలుస్తోందని తెలిపారు. దీనిపై సీఎం ముందుగా వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతలు తనను సంప్రదించారని వస్తున్న వార్తలను కిషన్ రెడ్డి ఖండించారు. తనను ఇప్పటివరకూ ఎవరూ సంప్రదించలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మూసీ పరివాహక ప్రాంతాల్లో నిర్మాణాలు వెలిశాయని.. 40ఏళ్లుగా అక్కడ నివాసం ఉంటున్న వాళ్లకు రాష్ట్ర ప్రభుత్వమే అన్ని వసతులు కల్పించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో కిషన్ రెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ధనవంతులు ఎవరూ లేరు. పేద ప్రజల ఇళ్లను కూల్చేముందు వాళ్లతో చర్చించిన తర్వాతే ముందుకు వెళ్లాలి. డ్రైనేజీ వ్యవస్థ అంతా మూసీలోనే కలుస్తోంది.. దానికి ప్రత్యామ్నాయం లేకుండా మూసీ సుందరీకరణ ఎలా సాధ్యమవుతుంది? రూ.లక్షన్నర కోట్లతో సుందరీకరణ చేస్తామంటున్న ప్రభుత్వం.. అ నిధులను ఎక్కడి నుంచి సమీకరిస్తుంది? కూల్చివేతల విషయంలో హైడ్రా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం తగదు. సామాన్యుల ఇళ్లను కూల్చివేస్తే బ్యాంకు రుణాలు ఎవరు చెల్లిస్తారఅని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఈ సందర్భంగా జమ్మూకాశ్మీర్ ఎన్నికలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 98శాతం హిందువుల ఓట్లు తమకే వచ్చాయని కిషన్ రెడ్డి చెప్పారు. కశ్మీరీ పండిట్లు మొత్తం తమకే ఓట్లు వేశారని చెప్పారు. ఆర్టికల్ 370రద్దు ఓ చరిత్ర అని, దాన్ని తిరిగి తీసికొని వచ్చే అవకాశమే లేదన్నారు. చిన్న ఘటనకూడా చోటు చేసుకోకుండా 60 శాతం ఓటింగ్ జరిగిందని ఆయన చెప్పారు. ఫేక్ నోట్లు నియంత్రించామని, టెర్రరిజాన్ని అరికట్టగలిగామని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఐఎస్ఐపై కఠిన చర్యల కారణంగానే ఇదంతా జరిగిందని కేంద్ర మంత్రి చెప్పారు. జార్ఖండ్‌లో జరిగే ఎన్నికల్లోనూ తామే గెలవబోతున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌ను ప్రపంచ దేశాల ముందు దోషిగా నిలబెట్టామని, చైనా ఆహారం, ఆయుధాలు పాకిస్థాన్‌కు ఇస్తోందని మండిపడ్డారు. కాశ్మీర్‌లో పాక్ ఆటలు ఇకపై సాగనివ్వమని కిషన్ రెడ్డి హెచ్చరించారు. అర్టికల్ 370 విషయంలో పునరాలోచన లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు. పదేళ్ల భాజపా పాలనలో భారతదేశం అంతర్జాతీయంగా బలపడుతోందన్నారు.

# కులమతాలకు అతీతంగా అందరికీ విద్య

## లక్ష్మీపురంలో గురుకులానికి శంకుస్థాపనలో భట్టి

మొదటి పేజీ తరువాయి

**ఖమ్మం,అక్టోబర్ 11(తెలంగాణ వీణ):**

కుల, మతాలకు అతీతంగా అందరినీ సమన్వయపరుచుకుంటూ ముందుకెళ్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. అన్ని వర్గాల వారి కోసం విద్యా బుద్ధులు నేర్పేందుకు నాంది పలికామన్నారు. చదువు, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచంతో పోటీపడే విధంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలోని లక్ష్మీపురంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలకు శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఈ ఏడాది సమీకృత గురుకులాలకు రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. సంకల్పం, చిత్తశుద్ధి ఉంటే సాధ్యం కానిదేది లేదు. వచ్చే విద్యా సంవత్సరానికి గురుకుల భవనాలు పూర్తి కావాలి. వీటిలో సకల సౌకర్యాలు పొందుపరుస్తున్నాం. ప్రభుత్వ విద్యావిధానం నిర్వీర్యం కాకుండా చర్యలు తీసుకుంటున్నాం. విద్యాసంస్థల విద్యుత్ బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు. పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో సమీకృత గురుకులాల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. కులమతాలకు అతీతంగా అందరినీ ఒక్కటి చేయటమే ప్రభుత్వ లక్ష్యమని.. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో ప్రజల్లో మత సామరస్యం పెరుగుతుందని అన్నారు. కొందరు ప్రభుత్వాన్ని అవమానించటమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో విద్యార్థులకు భోదన అందిస్తామని.. సకల సదుపాయాలతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తామని అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం కోసం ఈ ఏడాదికి రూ.5వేల కోట్లు కేటాయించామని అన్నారు భట్టి విక్రమార్క. మొదటి దశలో 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకి శంఖుస్థాపన చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం కులం ,మతం పేరు మీద గురుకులాలు ఏర్పాటు చేశారని.. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా అందరూ కలిసి ఒక్క దగ్గర చదువుకుంటారని అన్నారు. రాష్ట్ర ,దేశ నిర్మాణానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 25 వేల పాఠశాలలో రూ. 1100 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని అన్నారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# దేవి శరన్నవరాత్రి పూజలు

## పూజలో పాల్గొన్న బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్..

**తెలంగాణ వీణ / కంటోన్మెంట్**

కంటోన్మెంట్ ఆరో వార్డు శ్రీ వీరాంజనేయ శివ పంచాయతన దేవాలయం లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మహిషాసుర వర్ధిని అమ్మవారి కి మహిళలు దీపారాధన చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ హాజరయ్యారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువా తో సత్కరించారు. కార్యక్రమంలో శంకరయ్య, గోవర్ధన్ రాజ్, సత్యనారాయణ, గోపాల్ గౌడ్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు...

**తెలంగాణవీణ, కాప్రా**

చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ పరిధిలోని శ్రీ లక్ష్మి నరసింహాస్వామి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మహిళల ఆధ్వర్యంలో గురువారం రాత్రి అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. కాలనీలోని మహిళలు తిరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, రకరకాల బతుకమ్మలతో ఆటలు పాటలు పాడుతూ బతుకమ్మలను ఆడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవాలు అంటే మహిళలకు ఎంతో ఇష్టమైన పండుగని, తెలంగాణ సంస్కృతిలో మిళితమైన బతుకమ్మ ఉత్సవాలు అనాదిగా వస్తున్నాయని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మహిళలు, పిల్లలు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# పోచమ్మ దేవాలయంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..

**తెలంగాణ వీణ/నాచారం:**

నాచారం ఎర్రగుంట చెరువు పోచమ్మ ఆలయం ఆవరణలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు జరిగాయి..బీఆర్ఎస్ నాయకురాలు వసంత, కాలనీ మహిళలు అందరు కలిసి తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటం దాండియా ఆడుతూ పాడుతూ వైభవంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేశారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.





# రంగనాయక్ సాగర్ కట్ట పై విద్యుత్ సరఫరాను పునప్రారంభము చేసిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ

## త్వరలోనే జిల్లా అధికారులతో మాట్లాడి పూర్తి సమస్యలు పరిష్కారం చేస్తాము

**తెలంగాణ వీణ చిన్న కోడూరు**

స్థానిక సిద్దిపేట రంగనాయక సాగర్ కట్ట ప్రగణంలో గత కొద్ది నెలలుగా విద్యుత్ సరఫరా నిలిచిపోవటం తో స్థానిక ప్రజలు గోపికృష్ణ దృష్టికి రావటంతో తక్షణమే స్పదించి ప్రజలు పడుతున్నా ఇబ్బందులు గమనించి అక్కడ ఉన్న ఇరిగేషన్ అధికారులతో మరియు పోలీస్ శాఖ గార్ల తో మాట్లాడి నేడు విద్యుత్ సరఫరా పునప్రారంభం చేశారు. గత కొద్ది నెలల గా అక్కడ విద్యుత్ సరఫరా నిలిచిపోవడం తో మొత్తం చీకటి ఉండటం వలన ప్రజలు చాలా భయ బ్రాంతులకు గురి అవుతున్నారు. అక్కడ ఉన్నా సమస్యలను త్వరలోనే ఉన్నంత అధికారుల దృష్టికి మరియు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి పూజల హరిక్రిష్ణ గారి దృష్టి కి తీసుకవెళ్లి పూర్తిస్థాయి సమస్యలు పరిష్కరము చేస్తామని అన్నారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి కలిమోద్దీన్. కాంగ్రెస్ నాయకులు జనర్దన్ రెడ్డి. మైపాల్ రెడ్డి. శ్రీనివాస్. రాజు. నవీన్. చిన్న .ప్రవీణ్. అశోక్. అజ్మత్. తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల కోసం.. లౌకికవాదం పేరిట విమర్శలు

## -యాంత్రిక జీవితంలో సనాతన ధర్మమే రక్షణ

## -డాక్టర్ లక్ష్మణ్, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు

**తెలంగాణ వీణ , ప్రత్యేక ప్రతినిధి**

దేశంలో ఓట్ల కోసం లౌకికవాదం పేరిట సనాతన ధర్మాన్ని విమర్శించడం పరిపాటిగా మారిందని బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న దేశాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నత శిఖరాలకు చేర్చారని, గతానికి భిన్నంగా ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరువలో భారత దేశం ఉన్నట్లు స్పష్టం చేశారు. హిందూ సమాజం జాగృతం కాగా, లౌకికవాదుల చర్యలను అడ్డుకోవడానికి మరింత చైతన్య వంతం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా యువత యాంత్రిక జీవనానికి లోనై ధర్మం పట్ల ఆకర్షితులవుతుండడం శుభ పరిణామం కాగా, ధర్మాన్ని పరిరక్షిస్తే అది మనల్ని కాపాడుతుందని తెలిపారు. దేవి నవరాత్రుల పర్వదిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఉపవాస దీక్షలో ఉండగా, ప్రతి ఒక్కరూ అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ పుణ్యకార్యాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. అలాగే కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రం అద్భుతంగా ఉందని, తెలుగు రాష్ట్రాల్లోనే ఈ ఆలయం సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్నట్లు చెప్పారు. ఆధ్యాత్మిక



భావన, మానసిక ప్రశాంతతను పంచుతున్న క్షేత్ర సముదాయంలో చక్కటి ఏర్పాట్లు ప్రతి ఒక్కరిని మంత్రముగ్ధుల్ని చేస్తుందని అన్నారు. వర్గల్ క్షేత్రాన్ని దర్శించుకోవడం తన పూర్వజన్మ సుకృతమని, దేవి ఉపాసకులు, క్షేత్ర వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో ప్రధాన క్షేత్రాలకు దీటుగా వర్గల్ క్షేత్రం రూపుదిద్దుకుంటున్నట్లు తెలిపారు. శరన్నవరాత్రి మహోత్స వాల సందర్భంగా శుక్రవారం అష్టోత్తర శతకలాభిషేకం అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, చండీ హోమం, అలంకరణ, ప్రత్యేక పూజలు, జరిగాయి. 108 కళాశాలలో సుగంధ ద్రవ్యాలతో నింపి స్థాపన అనంతరం వేద పండితులు అత్యంత భక్తి శ్రద్దల మధ్య పూజలు, భజనలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు అర్చకులు వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేయడంతో పాటు శేషవస్త్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా బిజెపి అధ్యక్షులు మోహన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గురువారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా నోయల్ టాటా

## బోర్డు ఏకగ్రీవ నిర్ణయంతో ఊహాగానాలకు చెక్

మొదటి పేజీ తరువాయి

చేస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది. నోయల్ రతన్ టాటాకు వరసకు సోదరుడు అవుతారు. సవతి తల్లి సిమోన్ టాటా కుమారుడు. ఆయన ఇప్పటికే టాటా గ్రూపులోని పలు కంపెనీల్లో వివిధ కీలక హోదాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ట్రెంట్, వోల్టాస్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్, టాటా ఇంటర్నేషనల్ కంపెనీలకు ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. టాటా స్టీల్, టైటాన్‌కు వైస్ ఛైర్మన్‌గానూ ఉన్నారు. శ్రీ రతన్ టాటా ట్రస్ట్ బోర్డులోనూ నోయల్ సభ్యుడిగా ఉన్నారు. టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌లో టాటా ట్రస్ట్స్‌కే అత్యధికంగా 66శాతం వాటా ఉంది. అందువల్ల టాటా టస్ట్÷-సక్రు ఛైర్మన్ హోదాలో ఉన్న వ్యక్తి.. గ్రూపు కంపెనీల కార్యకలాపాలు, వృద్ధి నిర్ణయాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఇప్పటివరకు టాటా ట్రస్ట్స్ ఛైర్మన్‌గా రతన్ టాటా ఉన్నారు. ఆయన మరణంతో టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ పదవి ఖాళీ అయ్యింది. ఇప్పుడు ఈ బాధ్యతలను నోయల్ టాటాకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ పదవి విషయంలో తొలుత వేర్వేరు పేర్లు వినిపించినప్పటికీ.. నోయల్ టాటాకే పగ్గాలు అప్పగించడం విశేషం. 1991లో రతన్ టాటాకు టాటా గ్రూప్ బాధ్యతలు అప్పగించారు. అప్పుడే ఆయన టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ పదవి చేపట్టారు. టాటా గ్రూప్‌లోని రిటైల్ కంపెనీ ట్రెంట్, టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్‌కు చైర్మన్‌గా / టాటా స్టీల్, టైటన్‌లకు వైస్ చైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ట్రెంట్ హయాంలో సాధించిన విజయాలు సర్వత్రా ప్రశంసలు అందుకున్నాయి. ట్రెంట్ మార్కెట్ క్యాప్ రూ.2.93 లక్షల కోట్లకు చేరుకుంది. నోయెల్ టాటా ఆగస్టు 2010 నుంచి నవంబర్ 2021 వరకు టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కూడా ఉన్నారు. ఆయన పదవీ కాలంలో కంపెనీ టర్నోవర్ 500 మిలియన్ డాలర్ల నుంచి 3 బిలియన్ డాలర్లకు పెరిగింది.

# మీ కుటుంబానికి అండగా ఉంటాం

## పరామర్శించి 5000 వేళ రూపాయల ఆర్థిక సహాయం

**తెలంగాణ వీణ, జగదేవపూర్**

ధైర్యంగా ఉండండి మీ కుటుంబానికి మేమంతా ఉంటామని మీ కుటుంబానికి ఎలాంటి కష్టం వచ్చినా తోడుగా ఉంటామని బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల అంజయ్య అన్నారు . ఈ సంధర్బంగా పలుగుగడ్డ గ్రామానికి చెందిన గుర్జకుంట పరమేశ్వర్ (33) సం,,రాలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు కొన్ని రోజుల క్రితం మరణించిన విషయం తెలిసిందే వారి కుటుంబ సభ్యులను బి ఆర్ ఎస్ కార్యకర్తలు గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల అంజయ్య శుక్రవారం రోజున పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమ%శీ% లో గ్రామ తాజా మాజీ సర్పంచ్ శ్రీపతి రాజేశ్వరి రవి, వార్డు సభ్యులు లోకుల సుజాత సాయిరాం, కో ఆప్షన్ సభ్యులు నర్రా కనకయ్య, గువ్వ రమేష్, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు లింగాల కనకయ్య, బి ఆర్ ఎస్ మాజీ యూత్ అధ్యక్షులు కృష్ణ, కరుణాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ అరుముల్ల నర్సింలు, కులం పెద్దమనిషి నర్రా పెద్ద ఇస్తారి, కనకయ్య, రాములు, ప్రవీణ్, ఆనంద్, శశిధర్, వెంకటేష్, కృష్ణ, కనకయ్య, బాలెల్లు, నరేష్, రవి, సుధాకర్,నర్సింలు, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు



# విజయదశమి అంటేనే విజయం

## -మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్.

**తెలంగాణవీణ, మేడ్చల్ జిల్లా ప్రతినిధి**

విజయదశమి అంటేనే విజయానికి ప్రతీకగా నిలుస్తోందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకొని తొమ్మిది రోజుల పాటు దుర్గామాతను వివిధ అలంకరణలతో అలంకరించి , అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారని, అనంతరం విజయ దశమి (దసరా) పండగను జరుపుకోవడం ఎంతో శుభపరిణామమని అన్నారు. ఈ దసరా పండగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలకు కలెక్టర్ గౌతమ్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# శోభాయాత్రల్లో డీజేలకు అనుమతి లేదు

**తెలంగాణ వీణ, కోహెడ**

కోహెడ మండల పరిధిలో దుర్గా శోభయాత్రలకు ఎలాంటి డీజేలకు అనుమతి లేదని, ఎవరైనా నిబంధనలు అతిక్రమించి నట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని కోహెడ ఎస్ఐ పి అభిలాష్ డీజేలు ఉపయోగిస్తే యాత్ర యజమానులపై కేసులు తప్పవని కోహెడ ఎస్ఐ పి అభిలాష ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎవరైనా డీజేలు ఉపయోగిస్తే యాత్రకు సంబంధించిన వ్యక్తులపై, డీజేల యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలందరూ పోలీస్ వారికి సహకరించి శాంతియుత, ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని కోరారు.



# రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

## రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**తెలంగాణ వీణ హుస్నాబాద్:**

రాష్ట్ర ప్రజలకు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ఈ విజయదశమి జరుపుకుంటామని ప్రతి ఒక్కరు ఆ దుర్గా భవాని అమ్మవారి ఆశీర్వాదంతో ఆయుఆరోగ్యలతో, సుఖ సంతోషాలతో ,సిరి సంపదలతో ఈ సంవత్సరం ప్రారంభించే అన్ని పనుల్లో విజయం సాధించాలని కోరుకున్నారు. దసరా నాడు శుభసూచకంగా పాలపిట్టను దర్శించి, షమీ వృక్షానికి పూజ చేసి , జమ్మి ఆకును బంగారంగా భావించి పెద్దలకు సమర్పించుకొని ఆశీర్వాదం తీసుకోవడం తెలంగాణలో గొప్ప సంస్కృతి సాంప్రదాయానికి నిదర్శమని మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. ప్రతి ఒక్కరూ పెద్దల ఆశీర్వాదం తీసుకొని భవిష్యత్తులో విజయం సాధించే దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు.




# దుర్గామాత దేవాలయం దాతల శిలాపల్కాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

యాదగిరిగుట్ట గుండ్లపల్లి గ్రామ శ్రీ దుర్గా మాత దేవాలయంలో శ్రీ దుర్గా శరన్నవరాత్రుల్లో ఉత్సవాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్మాణానికి దాతలుగా విచ్చేసి సహకరించిన దాతలు అందరి పేర్లు కల శిలాఫల్కాలను ఆవిష్కరించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఈకార్యక్రమంలో పాల్గొన్న యాదాద్రి మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధా హేమేంధర్ గౌడ్, 8వ వార్డు కౌన్సిలర్ ముక్కర్ల మల్లేష్ యాదవ్, కో ఆప్షన్ పెరబోయిన పెంటయ్య, మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్, దీకొండ జొగేషా, ఆరే లక్ష్మయ్య ,మచ్చ నరసింహ, వెలిశాల బ్రహ్మచారి,ముక్కెర్ల వెంకటేష్ యాదవ్,,ఆరే శ్రీధర్ గౌడ్, గుండ్లపల్లి శ్రీరామ్ గౌడ్ ,గుండు జ్యోతి,గుండు నరసింహ,పరబోయిన భంగారి,కొన్నే వెంకటేష్ ఎర్రగుంట్ల శేఖర్,కోలా మైస గౌడ్,ఆరే వెంకటేష్ గౌడ్, ముక్కెర్ల అనిల్ యాదవ్,బలరాం,తదితరులు పాల్గొన్నారు





# కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం సబబు కాదు

-నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి నోటిని అదుపులో పెట్టుకొని మాట్లాడండి

-10 సంవత్సరాలు బిఆర్ఎస్ పరిపాలన ఇలా చేశారో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుసు

-టిఆర్ఎస్ ప్రభుత్వానికి చెంపపెట్టుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పారు

**తెలంగాణ వీణ వెల్దుర్తి మాసాయిపేట**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. శుక్రవారం నాడు వెల్దుర్తి ఎంపీడీవో కార్యాలయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే తన కార్యక్రమం చేసుకోకుండా కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని వెల్దుర్తి మండల కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారెంటీ పథకాలలో భాగంగా ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, రెండు లక్షల రుణమాఫీ చేసిన కార్యక్రమాలు ఎమ్మెల్యేకు కనిపించడం లేదా అంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారు ప్రశ్నించారు. పది సంవత్స రాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని వారు మండి పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగిన సునీత లక్ష్మారెడ్డి నియోజక వర్గ అభివృద్ధికి మాత్రం కృషి చేయ లేదని వారు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆమె చేసిన వ్యాఖ్యలు ఆమె విజ్ఞతకే వదిలి వేస్తున్నామని తెలిపారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఎమ్మెల్యే ప్రవర్తిస్తున్నారని ఎక్కడ వెళ్లిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే పనిగా పెట్టుకున్నారని వారన్నారు. ఆగ్రహం వ్యక్తం చేశారు పదవి కోసమే బిఆర్ఎస్ పార్టీలో చేరి ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆమెకు కాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడే అర్హత లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు రాజకీయంలో మీకు కాంగ్రెస్



పార్టీ రాజకీయ చరిత్రను నేర్పినటువంటి కన్నా తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు మీకు లేదని వారు మండిపడ్డారు ఇకనైనా వెల్దుర్తి మండలానికి వచ్చినప్పుడు బి ఆర్ ఎస్ కార్యకర్తలను వెల్దుర్తి మండల బిఆర్ఎస్ కార్యకర్తలను వెంట పెట్టుకోవడమే కాకుండా వారికి ఎటువంటి సమాచారాలను ఇవ్వకుండా ఇతర మండలాల బి ఆర్ ఎస్ కార్యకర్తలను వెంటబెట్టుకొని రావడం గొప్పతనం ఏమి కాదని వెల్దుర్తి మండల లో బీఆర్ఎస్ కార్యకర్తలు లేరా ఇతర మండల బిఆర్ఎస్ కార్యకర్తలను వెంటపెట్టుకొని ఒరగ తీసేది ఏమీ లేదని ఇకముందు ఎటువంటి కార్యక్రమాలలో ఇతర మండలాల కార్యకర్తలను వెంటపెట్టుకొని రావడం కాదు వెల్దుర్తి మండల కేంద్రానికి వచ్చినప్పుడు వెల్దుర్తి మండల బిఆర్ఎస్ కార్యకర్తలకు ఎటువంటి సమాచారాలు ఇవ్వకుండా వచ్చి కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేస్తే ఇకపై ఊరుకునే ప్రసక్తి లేదని కాంగ్రెస్ కార్య కర్తలు ఆరోపిస్తున్నారుఈ కార్య క్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, మాసాయిపేట మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, తల్లారి మల్లేశం, మాసాపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రాజి రెడ్డి సొసైటీ డైరెక్టర్లు పోతిరెడ్డి కిష్టా గౌడ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# గడ్డి మందు తాగి యువకుడు మృతి

- మత్తుకు బానిసైనా మృతుడు రవితేజ

- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**తెలంగాణ వీణ , దుబ్బాక ప్రతినిధి**



మద్యం మత్తుకు బానిసై యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన దుబ్బాక మండలం పద్మనాభం పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన వేముల రవితేజ సంవత్సరం క్రితం కొండాపురం గ్రామానికి చెందిన అమ్మాయిని ప్రేమించి ప్రేమ వివాహం చేసుకున్నాడు. పెళ్లి చేసుకున్న నెల రోజులకే ఇద్దరి మధ్య మనస్పర్థాల్ ఏర్పడి విడాకులు తీసుకోవడం జరిగింది. ఈ క్రమంలో మృతుడు రవితేజ మద్యం మత్తుకు బానిసై ఏ పని చేయక, ఎవరి మాట వినకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరించేవాడు. ఈ క్రమంలో తేదీ 07-11-24 రోజున ఉదయం మద్యం బాగా తాగి, ఆ మైకంలో గడ్డి మందు తాగినట్టు తన బావ సుధాకర్ కు ఫోన్ ద్వారా తెలిపాడు. వెంటనే రవితేజ దుబ్బాక ప్రభుత్వాసుపత్రి తరలించగా ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట తరలించారు. అక్కడ ఆసుపత్రిలో చికిత్స చేస్తూ మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తీసుకెళ్లాలని వైద్యులు తెలిపారు. కానీ తండ్రి తన కొడుకు బతకాలని తాపత్రయంతో సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట అశ్విని ఆసుపత్రికి తీసుకెళ్లారు. నేడు అనగా శుక్రవారం రోజున వైద్యులు రవితేజ మరణించాడని తెలిపారు. మృతుని తండ్రి వేముల మల్లేశం నా కుమారుడి మరణానికి ఎవరు బాధ్యులు కారని పోలీసులకు తెలిపారు. మృతుని తండ్రి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# దేవి శరన్నవరాత్రి సందర్భంగా భజన

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

యాదగిరి పల్లి నల్ల పోచమ్మ వాడలో దుర్గామాత భజన కార్యక్రమం భాగంగా నవరాత్రులు ఎంతో భక్తిశ్రద్ధలతో చేసిన భక్తులు పాల్గొని భజనలు చేశారు ఈ కార్యక్రమంలో కొంగరి లావణ్య, రాయగురు అంజయ్య, గోపాల నర్శింలు శ్రీ రామ్ మూర్తి పాల్గొ న్నారు



# అనాధ వృద్ధులను ఆదుకోవాలి - మామిడి సోమయ్య

**తెలంగాణవీణ, హైదరాబాద్**

సమాజంలో ఆదరణ లేక అనాధలుగా మారుతున్న వృద్ధులను ఆదుకోవాలని సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, మహానది పత్రిక సంపాదకులు మామిడి సోమయ్య అన్నారు. అందరు ఉన్నా, కొందరు తల్లిదండ్రులు ఎవరూ లేని అనాధలుగా మారుతున్నారని, తల్లిదండ్రులను అనాధలను చేయడం సరైంది కాదని అన్నారు. శుక్రవారం ఆయన తన తండ్రి కీర్తి శేషులు మామిడి రామయ్య 14వ వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్ వివేకానంద నగర్ లో స్పందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఉచిత వృద్ధాశ్రమంలో వృద్ధుల కోసం నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ..నిరుపేద అనాధ వృద్ధులను చేరదీసి వారికి ఆశ్రయం కల్పించి సేవలు అందిస్తున్న స్పందన ఫౌండేషన్ ఆశ్రమం నిర్వాహకులను అభినందించారు. తన తండ్రియైన కీర్తి శేషులు మామిడి రామయ్య పేరిట ఏర్పాటు చేసిన మామిడి రామయ్య ఫౌండేషన్(ఎంఆర్ ఎఫ్ ) ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఆయన వర్ధంతి రోజున సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఇతర సందర్భాల్లో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో ఇలాంటి అనాధ వృద్ధులను, పిల్లలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన కోరారు.




# గౌడ్ సంఘం అధ్యక్షుడు కానుగు బిక్షంగౌడ్ మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య..

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామానికి చెందిన గౌడ్ సంఘం అధ్యక్షుడు కానుగు బిక్షంగౌడ్ గుండెపోటుతో మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అతడి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.





# నాగారం మున్సిపల్ కార్యాలయంలో దుర్గమాత పూజలు..

**తెలంగాణవీణ, కీసర :**

నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో దసరా పండుగ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి శుక్రవారం దుర్గామాతకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలకు పూజలు చేశారు. ఈ విజయదశమి ప్రతి ఇంట సుఖసంతోషాలను , ఆయురారోగ్యాలను కల్పించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ జిజ్యా శ్రీనివాస్ గౌడ్, మేనేజర్ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.



# తార్నాక హనుమాన్ నగర్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..

**తెలంగాణ వీణ/తార్నాక:**

తార్నాక హనుమాన్ నగర్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు జరిగాయి..బీజేపీ నాయకురాలు జ్యోతి, కాలనీ మహిళలు అందరు కలిసి తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటం దాండియా ఆడుతూ పాడుతూ వైభవంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.అనంతరం బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో జీ, వినోద, రామ,ఝాన్సి, మంజు,సరోజ, సృజన, అనుష, జసిక, ధన ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.





# మార్కెట్ యార్డు పార్క్ లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

యాదగిరి గుట్ట మార్కెట్ యార్డు లోని మహిళలంతా పట్టు చీరలతో ఒంటి నిండా నగలతో అలంకరించుకుని సంప్రదాయంగా వస్తున్న ఆచారాన్ని కొనసాగించడం ఇప్పుడు ఉన్న చిన్న వాళ్ళకి కూడా తెలిసే విధంగా పెద్ద చిన్న తార తమ్యం లేకుండా రంగు రంగు పూవులతో బతుకమ్మలను పేర్చుకొని ఎంతో సంబరంగా ఆడీ పాడి సంబరాలు చేసుకున్నారు



# కిరాణం షాపులో చోరీ...

**తెలంగాణవీణ, కీసర :**

కిరాణ షాపులో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడిన ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కీసర సీఐ వెంకటయ్య వివరాల ప్రకారం.. కీసర మండల కేంద్రంలోని శివాజీ నగర్ లో ఆలీ కాలనీలో కిరాణం షాపు నిర్వహిస్తున్నాడు. అయితే గురువారం రాత్రి రోజువారిగానే దుకాణానికి తాళం వేసి ఇంటికి వెళ్లగా.. అర్ధరాత్రి వేళ గుర్తు తెలియని దుండగులు షట్టర్ ను ఇనుప రాడ్లతో పగలగొట్టి లోపలికి ప్రవేశించి షాపులోని రూ.10 లక్షల విలువ చేసే సామాగ్రితో పాటు నగదును అపహరించారు. పథకం ప్రకారమే షాపు వద్ద సీసీ కెమెరా కనెక్షన్లు తొలగించి షాపులోని రూ.4 లక్షలు విలువ చేసే సిగరెట్ ప్యాకెట్లు, నగదు మొత్తం రూ.5.23 లక్షల నగదును ఎత్తుకెళ్లారు. దీంతో బాధితుడు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




# జై భవాని జై జై భవాని మమ్మేలు దుర్గా భవాని..

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

శరన్నవరాత్రి ఉత్సవాలు లో భాగంగా తొమ్మిదవ రోజు కావడం వల్ల విశేష పూజలు పారాయణలు కుంకుమ అర్చన చేశారు ఈ కార్యక్రమాన్ని ఏం ఎల్ ఏ బీర్లా ఐలయ్య మాలా ధారణ స్వాములు భక్తులు పాల్గొన్నారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు







## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత రెడ్డి

**తెలంగాణ వీణ శివ్వంపేట్**

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు 57 మందికి ఈరోజు పంపిని చేస్తున్నట్టుగా సునీత రెడ్డి చెప్పారు అలాగే చెక్కులు అందుకుంటున్న అందరికీ శుభాకాంక్షలు తెలిపారు చెక్కులు వచ్చి మూడు నెలలు అయింది ఇన్ని రోజులు ప్రభుత్వం సమయం వృధా చేసింది ఈ పండుగల సమయంలో ఇంతకుముందే చెక్కులు వచ్చి ఉంటే ప్రజలకు ఉపయోగపడేటివి అని అన్నారు కావాలని చెక్కులు ఆపడం జరిగింది ఇలా చేయడం ప్రభుత్వానికి మంచిది కాదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు కళ్యాణ లక్ష్మి తో పాటు ఒక తులం బంగారం ఇస్తా అన్నారు ఈ కళ్యాణ లక్ష్మి ఇవ్వడానికి ఎన్ని రోజులు టైం పట్టింది అని అన్నారు అలాగే రెండు లక్షల రుణమాఫీ నేరుగా చేస్తామన్నారు ఇప్పటివరకు ఇప్పటివరకు చాలామందికి ఇంకా రుణమాఫీ కాలేదు అన్నారు 2000 పెన్షన్ నుంచి 4000 చేస్తా అన్నారు అలాగే చదువుకునే ఆడపిల్లలకి స్కూటీలు ఇస్తామన్నారు అది కూడా ఇవ్వాలని ప్రజల తరఫున నేను డిమాండ్ చేస్తున్నాను అని మాట్లాడారు మీ పంచుకోవడానికి నేను ఎప్పటికీ అందుబాటులోనే ఉంటాను అలాగే ప్రతి శుక్రవారం నర్సాపూర్ లోనే పొద్దున నుండి సాయంత్రం వరకు అక్కడే ఉంటాను అధికారం నుండి సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నిస్తాను అలాగే కొందరు అధికారులు ఏకపక్షంగా ప్రభుత్వాలు ఎప్పుడు శాశ్వతం కాదు ప్రజల కోసం కష్టపడమని అన్నారు



## ఉద్యోగస్తులకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సిలబస్ కీలకం-ప్రొఫెసర్ వై వెంకటేశ్వర్లు

**తెలంగాణ వీణ సిద్దిపేట ప్రతినిధి:**

ఉద్యోగస్తులకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సిలబస్ కీలకమని ప్రొఫెసర్ వై వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం రోజు డా బి.ఆర్ అంబేద్కర్ హైదరాబాద్ సార్వత్రిక విశ్వ విద్యాలయం అదనపు పరీక్షల నియంత్రణ అధికారి వై. వెంకటేశ్వర్లు స్థానిక సిద్దిపేట అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయ ప్రాంతీయ అభ్యాసకుల సహాయక విద్యా కేంద్రం ను సందర్శించారు. ప్రొఫెసర్ వై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...అధ్యయన కేంద్రం (స్టడీ సెంటర్) ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేని గ్రామీణ యువతకు, పేదవారికి, ఉద్యగంలో ఉండి పదోన్నతి కోరుకునే వారికి అతి తక్కువ ఫీజు తోనే ఉన్నత విద్యను అందుకునే అవకాశాన్ని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కల్పిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు ఇంటి వద్దే ఉండి ఉన్నత విద్యను చదువు కోవాలనుకునే వారికి ఎంత గానో ఉపయోగ పడుతుందని తెలిపారు.సిద్దిపేట ప్రాంతీయ అభ్యాసకుల సహాయ కేంద్రం సమన్వయ కర్త డా. ఎం. శ్రద్దానందం మాట్లాడుతూ.. నినాదంతో అడ్మిషన్లు జరుగుతున్నవని, ఇంటివద్దే ఉండి ఉన్నత విద్యను చేరుకునే అవకాశాన్ని ఇది కల్పిస్తుందని తెలిపారు. కాబట్టి ఈ అవకాశాన్ని అశక్తి కల అభ్యర్థులు ఇట్టి అవకాశాన్ని వినియోగించాలని తెలిపారు.



# తిరుమలలో ముగింపు దశకు బ్రహ్మోత్సవాలు


## విద్యుద్దీపకాంతుల్లో తిరుమల గిరులు

**తిరుమల,అక్టోబర్11(తెలంగాణ వీణ):**

తిరుమలలో ముగింపు దశకు బ్రహ్మోత్సవాలు చేరుకున్నాయి. శుక్రవారం చక్రతాళ్వార్‌కు స్నానం చేయిస్తారు. కోనేటిలో భక్తుల స్నానాలకు ఏర్పాట్లు చేశారు. మరోవైపు శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ విద్యుత్ శాఖ తిరుమలలో ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలతో తిరుమల కొండ వైకుంఠాన్ని తలపిస్తోంది. వైకుంఠం భువికి దిగివచ్చిందా అన్న చందంగా విద్యుత్ కాంతులతో తిరుమల కొండ భక్తులను కనువిందు చేస్తోంది. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా వాహన సేవలను వీక్షించేందుకు వచ్చిన లక్షలాదిమంది భక్తులను ఆకట్టుకునేందుకు శ్రీవారి ఆలయాన్ని ప్రత్యేకమైన పార్కన్ , ఫకాడ్ లైటింగ్ తో టీటీడీ అలంకరించింది. రంగురంగుల కాంతులతో శ్రీవారి ఆలయ గోడలను, మహాద్వార గోపురం, మాడ వీధులు, ముఖ్యమైన కూడళ్లు, ఆర్చిల వద్ద భక్తులు మైమరచేలా విద్యుత్ వెలుగులను శోభాయమానంగా అలంకరించారు. తిరుమలలోని ఇతర ఆలయాలు, గా÷-డగ్గ÷న్లు, చెట్లను కూడా ప్రత్యేక విద్యుత్ కాంతులతో సినిమా సెట్టింగ్ లను అలంకరణలు చేశారు. పురాణాలు, ఇతిహాసాల్లోని దేవతల రూపాలతో తిరుమల కొండ మొత్తం విద్యుత్ బోర్డులు ఏర్పాటు చేయడంతో భక్తులకు వైకుంఠంలో ఉన్న అనుభూతి కలుగుతోంది. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలను కలియుగ వైకుంఠంగా అనుభూతి కలిగించేలా విద్యుత్ అలంకరణలకు టీటీడీ రూ.2.20కోట్లు మంజూరు చేసింది. శ్రీవారి ఆలయ ప్రాంగణం, కళ్యాణ వేదిక, కూడళ్ల వద్ద టీటీడీ 14 భారీ ఎలక్ట్రికల్ బోర్డులు, 30 చిన్న ఎలక్ట్రికల్ బోర్డులను ఏర్పాటు చేసింది. లక్ష్మి వేంకటేశ్వర, సీతా రాములు, శ్రీరామ పట్టాభిషేకం, మహా విష్ణు, విశ్వరూపం, దశావతార రూపాలను భారీ ఎలక్ట్రికల్ బోర్డులతో ఏర్పాటు చేశారు. అష్ట లక్ష్మలు, తుంబూరుడు, అన్నమాచార్యుడి వంటి ఇతర రూపాలతో మరో 30 ఎలక్ట్రికల్ బోర్డులను ఏర్పాటు చేశారు. భక్తులకు విస్మయం కలిగేలా విద్యుత్ కాంతుల అలంకరణకు 100 మందికి పైగా టీటీడీ విద్యుత్ శాఖ సిబ్బంది నెలరోజులకు పైగా తీవ్రంగా శ్రమించారు. విద్యుత్ అలంకరణలపై టీటీడీ ఈఓ జె.శ్యామలరావు మాట్లాడుతూ శ్రీవారిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే భక్తులను బ్రహ్మోత్సవాల్లో ఆకట్టుకునేలా ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా విద్యుత్ అలంకరణలను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని తెలియజేశారు. భక్తులు వాహన సేవలను తిలకించేందుకు తిరుమలలోని శ్రీవారి ఆలయ మాడ వీధులు, మ్యూజియం, వరహాస్వామి రెస్ట్ హౌస్, అన్నదానం కాంప్లెక్స్, రాంభగీచా, ఫిల్టర్ హౌస్, ఇతర ప్రాంతాల్లో 32 భారీ డిజిటల్ స్క్రీన్లను టీటీడీ ఏర్పాటు చేసింది. బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలకు విచ్చేసిన భక్తులను ఆకట్టుకునేలా జీఎన్సీ ఏరియాతో పాటు పలు పార్కుల్లో దేవతా రూపాలతో ప్రత్యేక ఎలక్ట్రికల్ కటౌట్ లు ఏర్పాటు చేశారు. తిరుమలలోనే కాకుండా తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం, బస్టాండ్, రైల్వే స్టేషన్ స్వాగత తోరణాల వద్ద ప్రత్యేకమైన విద్యుత్ అలంకరణలను టీటీడీ ఏర్పాటు చేసింది.

# అక్రమంగా లింగ నిర్ధారణ నిర్వహిస్తున్న బల్ల రవీందర్ ముఠా సభ్యులను అరెస్ట్ చేసిన కామారెడ్డి జిల్లా పోలీసులు





**తెలంగాణ వీణ కామారెడ్డి ప్రతినిధి**

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సింధు శర్మ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇంట్లోనే స్కానింగ్ సెంటర్ సెట్ చేసి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న రాజంపేట మండల కేంద్రానికి చెందిన బల్ల రవీందర్ తో పాటు మూటలోని నలుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్పి చంద్ర శర్మ తెలిపారు.

ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఎస్పీ సింధు శర్మ వెల్లడించారు. రాజంపేట మండలనికి చెందిన బల్ల రవీందర్ ఇంట్లోనే లింగ నిర్ధాణ పరీక్షలు చేస్తున్నాడని సమాచారంతో సిసిఎస్ పోలీసులు దాడి చేశారు.

ఆ సమయంలో సిద్దిపేట జిల్లా వర్గల్ గ్రామానికి చెందిన మహిళకు లింగ నిర్ధారణ చేస్తూ బల్ల రవీందర్ పట్టుపడ్డాడని బల్ల రవీందర్ గతంలో కామారెడ్డిలో పలు హాస్పిటల్లో స్కానింగ్ విభాగంలో పనిచేయడం జరిగిందని 2021 సంవత్సరంలో తాను పనిచేసిన కౌసల్య హాస్పిటల్ సీజ్ కావడంతో అక్రమ మార్గంలో అలవాటు పడిన రవీందర్ తను అల్ట్రా సౌండ్ స్కానర్ కొనుగోలు చేసి ఇంట్లో ఏర్పాటు చేసుకొని లింగ నిర్ధరణ చేస్తున్నాడని తెలిపారు.

ఈ కేసులో %ూ%1 బల్ల రవీందర్,అతడికి అల్ట్రా సౌండ్ అమ్మిన విజయవాడకు చెందిన %ూ%2 పోటాల సాంసంగ్, కృష్ణా జిల్లాకు చెందిన,%ూ%3 చింతలపూడి దుర్గాప్రసాద్, %ూ%4 బోయిని యాదగిరి,%ూ%5 ప్రవీణ్ కుమార్ పై నేరస్తులను అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. ఇకపై ఎవరైనా ఇలాంటి అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఎక్కడైనా అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారని తెలిపిన వెంటనే డయల్ 100ఫోన్ చేయాలని వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.

# ‘సంపూర్ణ విప్లవం’

## లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ జయంతి’

**తెలంగాణ వీణ, హైదరాబాద్**





లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ జయంతి లో ప్రొఫెసర్ సింహాద్రి సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ వీరు గొప్ప స్వాతంత్ర సమరయోధులు అని పేర్కొన్నారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో సూపర్ విప్లవకారునిగా గుర్తింపు వచ్చింద న్నారు. మాత్మ గాంధీ పిలుపుమేరకు1942 క్విట్ ఇండియా ఉద్యమంలో అత్యంత క్రియాశీలకంగా పాల్గొని లాహోర్ జైల్లో నిర్బంధించ బడ్డారు. కాంగ్రెస్ లో భాగంగా 1931లో కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ వ్యవ స్థాపక జనరల్ సెక్రెటరీగా జేపీ ఎన్నుకోబడ్డారన్నారు. ఆచార్య నరేంద్ర దేవ్, డాక్టర్ రామ్ మనోహర్ లోహియా, అరుణ అసఫ్ అలీ లాంటి సమాజ్వాదిల తో కలిసి రాజకీయ పోరాటాన్ని కొనసాగించారని చెప్పారు. వీరు సర్వోదయ ఉద్యమంలో భాగం పంచుకున్నారని. 1974 బీహార్ విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించి కరప్షన్ కు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నిర్వహించినారు. బీహార్ విద్యార్థి ఉద్యమ నాయకులు లాలు ప్రసాద్ యాదవ్ నితీష్ కుమార్ మొదలైన వారు సంపూర్ణ క్రాంతిలో భాగం పంచుకున్నారు. ఆనాటి ఇందిరా గాంధీ ప్రజాస్వామిక పాలనకు వ్యతిరేకంగా పోరాడటంతో 1975 విధించిన ఎమర్జెన్సీ లో భాగంగా జైలులో నిర్బంధించబడ్డారు. వారి నాయకత్వంలో ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి జనతా పార్టీని స్థాపించి 1977 ఎన్నికలలో కాంగ్రెస్ను ఓడించి కేంద్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబడిందన్నారు. జేపీని భారత రాష్ట్రపతి పదవికి జనతా పార్టీ నిర్ణయించినప్పటికీ వారు తిరస్కరించినారు. జేపీ 1979 లో పరమపదించినారు. మరణా నంతరం 1999లో భారత ప్రభుత్వం భారతరత్న అవార్డును, 1960 ప్రాంతంలోని మెగసేసే అవార్డు గ్రహీతగా నిలిచారు. వారు అమెరికాలో డిస్కాన్సిల్ యూనివర్సిటీలో విదేశీ విద్యను అభ్యసించి భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనడం జరిగింది. ఈనాటి కేంద్ర ప్రభుత్వ అథారిటేరియన్, వ్యక్తి కేంద్ర, ఆ ప్రజాస్వామిక, రాజ్యాంగ వ్యతిరేక పాలనను నిలువరించడానికి మరో సంపూర్ణ క్రాంతి ఉద్యమం రావాల్సిన అవసరం ఉందని ప్రొఫెసర్ సింహాద్రి తెలియజేసినారు. జయప్రకాష్ నారాయణ జయంతి సభలో పలువురు సమాజ్వాది పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ప్రొఫెసర్ వెంకట్రాజయ్య ఈ సమావేశంలో ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఎం. బాలు యాదవ్, పి శ్రీనివాస్, డాక్టర్ జీవన్, ఆర్ రాజేష్, ఏం ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఆదిపరాశక్తి రూపమే అమ్మవారు

## దసరా శరన్నవరాత్రుల ప్రత్యేకతే వేరు

**విజయవాడ,అక్టోబర్11(తెలంగాణ వీణ):**





అణువుల నుంచి బ్రహ్మాండాల వరకూ వ్యాపించిన విశ్వరూపిణి, విజయ వినోదిని ఆదిపరాశక్తి. ఒకరు కాదు, ఇద్దరు కాదు.. అమ్మల రూపంలో సమస్త మానవాళిని పులకింపజేయడానికి ఆ జగజ్జననియే తరలి వస్తున్న శుభవేళయే దసరా శరన్నవరాత్రులు. ఆశ్వీయుజ మాసం తొలి రోజుల్లో జరిగే ఈ రెండు వేడుకల్లోనూ కోట్లాది మందితో ఆరాధనలు అందుకొనే దైవం ఒక స్త్రీమూర్తి కావడం విశేషం. ఆమెనే సకల జగముల నేలే జగదాంబ. ప్రతీ ఒక్క మానవ మాత్రునికీ అత్యంత విశిష్ఠమని చెప్పాలి. అమ్మవారిని రోజూ నిష్టగా పుల రూపాల్లో పూజించడంతో పాటు నైవేద్యాలు సమర్పించి ఆరదాధించడం ఈ పండగ ప్రత్యేకత. వర్షఋతువు తర్వాత వచ్చే శరదృతువు అంటేనే వెన్నెల కాచే చల్లని సమయం. దేవీ నవరాత్రులను కూడా ప్రతీ హైందవ సమాజమూ అత్యంత భక్తి ప్రపత్తులతో జరుపుకుంటుంది. ఎందుకంటే, దుర్గాదేవి , అమ్మల గన్న యమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ అన్నా.. ఎవరో కాదు, ఆ ఆదిపరాశక్తే. నమ్మిన వారికి, దైవిక సిద్ధాంతాన్ని ఆచరించే వారికి ఆమె అనేక రూపాలలో దర్శనమిస్తుంది. ఈ శక్తి కూడా అనేక రూపాలలో కనిపిస్తున్నది. అనంత విశ్వం మహాశక్తిపైనే ఆధారపడి ఉంది. భారతీయ ధర్మశాస్త్రాలు ప్రతీ స్త్రీమూర్తినీ శక్తికి ప్రతీకగా అభివర్ణించాయి. ఆ మాటకొస్తే అవి నారీమణులను పూజ్యనీయుల జాబితాలోకే చేర్చాయి. త్రిమూర్తులను, త్రిమాతలను, ఇంకా మొత్తంగా దేవతల గణాన్నందరినీ సృష్టించింది ఆదిపరాశక్తియే. ఒక్కమాటలో చెప్పాలంటే, ఆమెనే యావత్ సృష్టికి కర్త కర్మ క్రియ. కాబట్టి, సర్వశక్తులకూ కేంద్రస్థానం ఈ మహాశక్తి. సృష్టికర్త, సంరక్షకురాలు, దుష్ట వినాశనకారి సర్వం ఆమెనే అని దేవీ భాగవత పురాణం పేర్కొన్నది. ఏడు సింహాలతో కూడిన రత్నాల సింహాసనంపైన ఆదిశక్తి కూర్చుని ఉండడాన్ని త్రిమూర్తులు చూసినట్లు అందులో ఉందని వేదపండితులు చెప్తారు. ఆదిబీజమే (ఆదిపరాశక్తి) తనంతట తాను పురుషుడుగా, ప్రకృతి (స్త్రీ)గా విభజితమైనట్లు అష్టాదశ పురాణాలలో ప్రధానమైన బ్రహ్మ పురాణం తెలిపింది. దేవీ భాగవతం ప్రకారం శక్తిలోని శకు ఐశ్వర్యమని, క్తికి పరాక్రమమని అర్థం చెప్పారు. సృష్టి ఆరంభంలో ఒక్క దేవి మాత్రమే ఉందని, ఆమెయే ఈ బ్రహ్మాండాల న్నింటినీ సృష్టించిందని బహ్వృచోపనిషత్‌లోనూ కనిపిస్తుంది. ఆమె నుండే త్రిమూర్తులు, సర్వమూ ఉద్భవించినట్టు కూడా అందులో ఉంది. ఎప్పుడైతే భూమిమీద దానవత్వం పెరుగుతుందో అప్పుడు తాను అవతరించి దుష్టశిక్షణ జరుపుతానని జగజ్జనని అన్నట్టు దేవీసప్తశక్తి పేర్కొంటున్నది. జగత్తులన్నింటికీ మూలమైన భగవంతుణ్ని సైతం సృష్టించింది భగవతి అయిన ఈ పరాశక్తియే. ఇంతేకాదు, ప్రతీ అణువణువులోని ప్రాణశక్తికి, ఆత్మయిక జీవుల్లో నిగూఢంగా ఉండే కుండలినీ శక్తులకూ, పరమాత్మలోని యోగ-మహామాయలకు.. అన్నింటికీ ఆదిమూలమూ ఆమెనే అని ఆధ్యాత్మిక వేత్తలు అంటారు. ఆ మహాశక్తి విశ్వరూపంలో మన దర్శనానికి అందింది అత్యల్పం. కాబట్టి, ప్రతి ఒక్కరూ అహాన్ని పక్కన పెట్టి శక్తి ఆరాధనకు సంసిద్ధులు కావాలి.శక్తి ఆరాధనను ఏదో ఒక మతానికో, వర్గానికో పరిమితం చేయనవసరం లేదు. విశ్వంలో కనిపించని శక్తులూ ఇంకా శాస్త్రవేత్తల మేధకు, విజ్ఞాన శాస్త్రాలకు అందకుండానూ ఉన్నాయి. అవన్నీ మహావిశ్వంలో భాగమే అయినప్పుడు, మానవాళికి సర్వతోముఖాభివృద్ధికి అవన్నీ ఉపయోగపడుతున్నప్పుడు వాటిని శక్తి రూపంలో ఆరాధించడంలో తప్పులేదు.

# ఆయుధ పూజకు ప్రాధాన్యం

## వాహన పూజలకూ ప్రత్యేకత

హైదరాబాద్,అక్టోబర్11(తెలంగాణ వీణ):

దసరా రోజున లోహ పరికరాలను, ఆయుధాలను పూజించే సాంప్రదాయం ఉంది. ఆధునిక కాలంలో వాహనాలను కూడా పూజిస్తున్నారు. వాహనాలను శుభ్రం చేసి దసరా రోజు పూలదండ వేసి పూజలు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్లు, బరాక్స్‌లలో కూడా ఆయుధాలను పూజించడం ఆనవాయితీగా మారింది. దీనికి కూడా దుర్గాదేవి లోహుడు అనే రాక్షసుని వధిస్తే లోహం పుట్టిందని .. అందుకనే దసరా రోజున లోహపరికరాలని పూజించే ఆనవాయతీ వచ్చిందని చెబుతారు. దుర్గ అంటే దుర్గములను తొలగించేది అని అర్థం. దుర్గేయురాలు కనుక దుర్గ అయింది. పురాణాల ప్రకారం దుర్గ అంటే అర్థం ఏమిటంటే దుర్ అంటే దుఃఖం, దుర్భిక్షం, దుర్వ్యసనం, దారిద్ర్యం మొదలైనవి. 'గ' అంటే నశింపచేసేది. కనుక దుర్గను ఆరాధించడం వలన దుష్టశక్తులు, భూత, ప్రేత, పిశాచ, రాక్షసుల బాధలు దరిచేరవు అని నమ్మకం. అందుకనే నవ రాత్రులు తొమ్మిది రోజుల్లో మొదటి మూడు రోజులు దుర్గారూపాన్ని ఆరాధించి అరిషడ్వర్గాలను.. తర్వాత మూడు రోజులు లక్ష్మి రూపాయలను ఆరాధించి సిరిసంపదలను, చివరి మూడు రోజులు సరస్వతి దేవి రూపాలను ఆరాధించి జ్ఞానాన్ని పొందుతారని పెద్దల నమ్మకం. ఈ తొమ్మిది రోజులు దుర్గసహస్రనామ పారాయణము అత్యంత ఫలవంతం. అంతేకాదు'దుం' అనే బీజాక్షరముతో కలిపి దుర్గాదేవిని పూజిస్తారు. ఈ దుర్గాష్టమి సోమవారం రోజున వస్తే అత్యంత శ్రేష్టమైన రోజుగా భావిస్తారు. దసరా నవరాత్రి దీక్షలో అతి ముఖ్యమైనది తిది నవమి. ఈ తొమ్మిదవ రోజు మంత్ర సిద్ధి కలుగును. కనుక 'సిద్ధదా' అని నవమికి పేరు. ఈ మహర్నవమి రోజున దేవి ఉపాసకులు అంతవరకు తాము చేసిన జపసంఖ్య ఆధారంగా హోమాలు చేస్తారు. ఇలా చేయడం వలన సర్వసిద్ధుల సర్వాభీష్ట సంసిద్ధి కలుగుతుందని నమ్మకం. ఈ మహర్నవమి రోజున క్షత్రియులు, కార్మికులు, వాహన యజమానులతో పాటు కులవృత్తులవారు తమ తమ ఆయుధాలను, పని ముట్లను పూజిస్తారు. విజయదశమి: దసరా నవరాత్రులలో చివరి రోజు విజయ దశమిగా జరుపుకుంటారు. ఆశ్వయుజ దశమికి శ్రవణా నక్షత్రంతో కలిస్తే విజయా అనే సంకేతం అని అర్థం. అందుకనే దీనికి 'విజయదశమి అనే పేరు వచ్చింది. ఇలా నవరాత్రులు భక్తీ శ్రద్దలతో అమ్మవారిని పూజించి అమ్మ దయకు పాత్రులవుతారు. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే భావిస్తారు అమ్మవారు భక్తులు .

# దసరా ఉత్సవాలకు బ్రిటిషర్ల ప్రోత్సాహం

## ఆయుధంగా వాడుకున్న రాబర్ట్ క్లైవ్

కోల్‌కతా,అక్టోబర్11(తెలంగాణ వీణ):

రాబర్ట్ క్లైవ్ సారథ్యంలోని ఈస్టిండియా కంపెనీ సేన 1757లో జరిగిన ప్లాసీ యుద్ధంలో బెంగాల్ నవాబు సిరాజుద్దౌలాను ఓడించి బెంగాల్‌పై పట్టు సంపాదించింది. భారత్‌లో తొలి విజయానికి ప్రతీకగా దుర్గామాతకు పూజచేసి విజయోత్సవం జరుపుకున్న ఈ ఉత్సవాలు క్రమంగా జాతీయో ద్యమానికి ఊతమయ్యాయి. అంతకుముందు ఇళ్లకే పరిమితమైన ఈ దసరా నవరాత్రులు క్రమంగా సామాజిక రూపం దాల్చటం కీలక పరిణామం. ఈస్టిండియా రాకతో బెంగాల్‌లో కీలకభూమిక పోషించిన జమీందార్లు, సంపన్నులు తమ ఆధిపత్యాన్ని, ప్రభుత్వంలో పట్టును, దర్పాన్ని చాటడానికి ఈ ఉత్సవాలను వేదికలుగా చేసుకున్నారు. తమ అధికారానికి కూడా ఈ ఉత్సవాలు దోహదం చేస్తుండటంతో ఈస్టిండియా కంపెనీ అధికారులూ ప్రోత్సహించారు. గవర్నర్ జనరల్ లార్డ్ వెస్లీ కాళీమాతకు గౌరవ ప్రదంగా తొమ్మిది తుపాకుల శాల్యూట్‌ను ప్రవేశపెట్టారు. అలా జమీందార్ల పర్యవేక్షణలో సాగిన దుర్గాపూజ జాతీయోద్యమం ప్రభావంతో సామాన్య ప్రజల ఉద్యమంగా మారింది. 1919లో జమీందార్లకు సంబంధం లేకుండా సామాన్య ప్రజానీకం దుర్గాపూజ నిర్వహించింది. దీన్ని బరోయారి (12 మందితో చేసిన) పూజ అంటారు. బాగ్‌బజార్‌లో సర్వజనపూజ మొదలైంది. వీటిలో క్రమంగా జాతీయోద్యమ నాయకులు, విప్లవనాయకులు కూడా ప్రవేశించారు. 1930లో కోల్‌కతా మేయర్‌గా ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ సర్వజన పూజను ముందుండి నడిపించారు. జాతీయోద్యమ ప్రచారానికి, స్వదేశీ వస్తువుల ప్రోత్సాహానికి ఈ ఉత్సవాలు వేదికగా మారాయి.

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

## మహా రథోత్సవంలో ఊరేగిన మలయప్పస్వామి

తిరుమల,అక్టోబర్11(తెలంగాణ వీణ):

శ్రీవారి బ్రహ్మోత్సవాలు తిరుమలలో వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం మహా రథోత్సవాన్ని నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి తిరుమాడ వీధుల్లో విహరించారు. గోవింద నామస్మరణతో భక్తులు రథాన్ని లాగారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు పారవశ్యంతో.. గోవిందానామస్మరణతో వీధులు మారుమ్రోగుతున్నాయి. స్వామివారికి కర్పూర హారతులిచ్చి? నైవేద్యాలు సమర్పించారు. అనాది నుంచి రాజులకు రథసంచారం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల మాడ వీధుల్లో శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తున్నాడు. బ్రహ్మోత్సవాల సమయంలో జరిగే ఈ రథోత్సవం ప్రసిద్ధమైంది. తిరుమాఢ వీధుల్లో రథంపై ఊరేగుతున్న శ్రీనివాసునికి భక్తితో నమస్కరిస్తూ ఓం నమో వేంకటేశాయ నామస్మరణ చేస్తున్నారు భక్తులు.మరోవైపు తిరుమల శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటలకుపైగా సమయం పడుతోంది. శ్రీవారి దర్శనం కోసం 26 కంపార్ట్‌మెంట్లలో వేచివున్నారు భక్తులు. గురువారం 60వేల775 మంది శ్రీవారిని దర్శించుకోగా..రూ.3 కోట్లకుపైగా హుండీ ఆదాయం వచ్చింది.

# వైభవంగా ముగిసిన బతుకమ్మ వేడుకలు

- జిల్లాలో ఉత్సాహంగా సాగిన పూలపండగ
- ఆడిపాడిన ఆడపడచులు..యువత కేరింతలు
- వచ్చే యేడాది రావాలంటూ వేడుకోలు

హైదరాబాద్,అక్టోబర్11(తెలంగాణ వీణ):

తొమ్మిది రోజుల పాటు సందడి చేసిన బతుకమ్మ సంబరాలు ముగిసాయి. వచ్చే యేడాది మళ్లీ రావమ్మా అంటూ ఆడపడచులు వీడ్కోలు పలికారు. గురువారం సద్దుల బతుకమ్మతో ఊరూవాడ సందడిగా కొనసాగింది. ఆడపడుచుల వీడ్కోలుతో బతుకమ్మ సాగిపోయింది. తెలంగాణలో ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు పూల జాతరతో జరుపుకున్న బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మతో ఘనంగా ముగిసింది. సద్దుల బతుకమ్మ సందర్భంగా పల్లె, పట్నం, ఊరూ, వాడా, తంగేడు, గునుగు పువ్వుల వనాలయ్యాయి. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. మొత్తంగా సద్దుల బతుకమ్మ పండుగ సంబురంగా ముగిసింది. తెలంగాణ ఇంట ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు రకరకాలపూలతో ఆనందంగా జరుపుకొన్నారు. చిన్నా, పెద్దా తేడాలేకుండా ఆడబిడ్డలు రామ రామ రామ ఉయ్యాలో.. తొమ్మిది రోజులు ఉయ్యాలో.. అంటూ ఆడిపాడారు. ముప్పై మూడు జిల్లాల తెలంగాణ బిడ్డలకు దీవెనలు ఇస్తూ బతుకమ్మ.. గంగమ్మ ఒడికి చేరింది. పూల సింగిడి సందడి చేసింది.. సద్దుల సంబురం కనులవిందు చేసింది.. ఆడపడుచుల ఆనందం ఆకాశాన్నంటింది.. తొమ్మిది రోజుల పాటు సంబురంగా జరుపుకున్న బతుకమ్మ వేడుకలను ఆడపడుచులు సంబురంగా జరుపుకున్నారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలైన బతుకమ్మ సంబురాలు తొమ్మిది రోజుల పాటు అంగరంగవైభవంగా జరిగాయి. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకల్లో పాల్గొని చివరిరోజు ట్యాంక్‌బండ్‌తో సహా, జిల్లాల్లో భారీ బతుకమ్మతో వేడుకలు నిర్వహించుకోగా సద్దుల బతుకమ్మను జిల్లా మహిళా మణులు భారీ బతుకమ్మలతో ఆడిపాడారు. అన్ని గ్రామాల్లో పూల పండగతో మహిళలు సందడి చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆడపడుచులు పెద్ద ఎత్తున బతుకమ్మ కార్యక్రమాల్లో పాల్గొని ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. చివరి రోజు ప్రతీ ఇంటా బతుకమ్మను పేర్చి ఇళ్లవాకిళ్ల ఎదుట బతుకమ్మ పాటలతో ఆడిపాడి చివరికి బతుకమ్మ ఘాట్‌ల వద్ద కూడా చిందేశారు. బతుకమ్మ ఉత్సవంలో చివరిరోజు జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు పాల్గొని సందడి చేశారు. ఆడపడుచులతో ఆడిపాడి సంబురం లో పాల్గొన్నారు. గల్లీల నుంచి పట్నం వరకు చిన్నారుల నుంచి పెద్దల వరకు బతుకమ్మ ఉత్సవాలను కనుల పండువగా జరుపుకున్నారు. ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంతో ప్రభుత్వ శాఖల అధికారులు అన్ని కార్యాలయాల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రోజుకొక శాఖ ఉద్యోగులు కార్యాలయాల్లో బతుకమ్మలు పేర్చి డీజే పాటలతో సందడి చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాలు ట్యాంక్‌బండ్ వద్ద సంబరంగా సాగాయి. సాంస్కృతిక కళారూపాలతో,

పెద్దఎత్తున డప్పు చప్పుళ్లు, కళాకారుల నృత్యాలతో ట్యాంక్‌బండ్‌వరకు ఊరేగింపు కళాత్మకంగా సాగింది. రాత్రి పొద్దుపోయేవరకు ట్యాంక్‌బండ్‌పై ఆడబిడ్డలు బతుకమ్మ ఆడారు. వరంగల్ నగరంలో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. వేల మంది మహిళలు హన్మకొండలోని పద్మాక్షి గుండం, వరంగల్‌లోని రంగసముద్రం వంటి ప్రాంతాల్లో ఆడిపాడారు. కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, ఆదిలాబాద్, నిర్మల్, మంచి ర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నల్లగొండ, ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో సద్దుల పండుగ ఉత్సాహంగా సాగింది. పలు ప్రాంతాల్లో ఉత్తమ పాట, ఆటలకు బహుమతులు ప్రకటిం చడంతో ఆడిపాడేందుకు యువతులు పోటీపడ్డారు. సిద్దిపేటలో పెద్ద ఎత్తున కోమటి చెరువు వద్ద ఆడిపాడారు.

# బాసరలో ఘనంగా శరన్నవరాత్రి

## వేడుకగా అక్షరాభ్యాసాలు

నిర్మల్,అక్టోబర్11(తెలంగాణ వీణ):

ప్రముఖ పుణ్యక్షేత్రం బాసరలో దేవీ శరన్నవరాత్రులు వైభవంగా సాగుతున్నాయి. చదువులతల్లి సరస్వతి దేవీ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా అక్షరాభ్యాసాలు కూడా జోరుగా సాగాయి. ఈ సందర్భంగా బాసర ఆలయానికి భక్తజనం పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. చిన్నారులకు పెద్దఎత్తున అక్షరాభ్యాసాలు చేయిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి చిన్నారులకు అక్షరాభ్యాసాలు ప్రారంభమయ్యాయి. వేకువజాము నుంచే అమ్మవారి వేదపారాయణం నిర్వహణ చేపట్టారు. ఏటా బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో శారదీయ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతాయి. రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అటు రైల్వే స్టేషన్‌లో భక్తుల సందడి కనిపించింది. బాసర సరస్వతీ అమ్మవారిని మూల నక్షత్రంలో దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ నక్షత్రం నవరాత్రుల్లో రావడం విశేషం. ఇందు కోసం ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు తమ చిన్నారులకు పెద్ద సంఖ్యలో అక్షరశ్రీకారాలు జరిపించుకున్నారు. ఇకపోతే దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలతో మండపాలు, ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. జిల్లావ్యాప్తంగా మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన పూజలు చేస్తారు.



# హైదరాబాద్ నగరంలో దారుణం

## ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అమ్మవారి విగ్రహం ధ్వంసం

హైదరాబాద్,అక్టోబర్11(తెలంగాణ వీణ):

హైదరాబాద్ నగరంలోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో దారుణం చోటు చేసుకుంది. దేవి నవరాత్రుల సందర్భంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాన్ని గత అర్ధరాత్రి దుండగులు ధ్వంసం చేశారు. ఈ విషయాన్ని శుక్రవారం ఉదయం స్థానికులు గుర్తించి.. నిర్వాహకులకు సమాచారం అందించారు. దీంతో అమ్మవారి భక్తులతోపాటు పలు హిందు సంఘాల నేతలు.. ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు చేరుకున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న బేగంబజార్ పోలీసులు నాంపల్లి గ్రౌండ్స్‌కు చేరుకున్నారు. అబిడ్స్ ఏసీపీ చంద్రశేఖర్‌తోపాటు ఇతర పోలీస్ ఉన్నతాధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేశారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోకి ప్రవేశించిన దుండగులు తొలుత విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఆ తర్వాత ఆ ప్రదేశంలోని సీసీ కెమెరాలను పగలకొట్టారు. అనంతరం అమ్మవారి విగ్రహం చేతిని విరగొట్టారు. అంతేకాకుండా అమ్మవారి విగ్రహం వద్దనున్న పూజా సామాగ్రిని సైతం చెల్లాచెదురుగా పడేశారు. అమ్మవారి విగ్రహం చుట్టూ ఏర్పాటు చేసిన బారికేడ్లను సైతం దుండగులు తొలగించారు.

# ఉమ్మడి జిల్లాలో సన్నాల సాగు

## ధాన్యం సేకరణపై అధికారుల కసరత్తు

నిజామాబాద్,అక్టోబర్11(తెలంగాణ వీణ):

ఉమ్మడి జిల్లాలో ధాన్యం సేకరణకు జిల్లా యంత్రాంగం సన్నద్ధమవుతోంది. సన్న రకాలు సాగు చేసిన రైతులకు మద్దతు ధరపై క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించిన నేపథ్యంలో సన్నరకాలు, దొడ్డు ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సన్న రకాలను గుర్తించేందుకు ఈ సీజన్‌లో సాంకేతికతను వినియోగించుకోనున్నారు. అయితే వరి ధాన్యం సేకరణలో సన్నధాన్యం నిర్ధారణెలి సమస్యగా ఉంది. నిబంధనల మేరకు బియ్యం గింజ పొడవు 6 మిల్లిమీటర్ల కన్నా తక్కువగా ఉండాలి. వెడల్పు 2 మి.మీలకు మించకుండా, పొడవు, వెడల్పు నిష్పత్తి, 2.5 కన్నా ఎక్కువ ఉండే వాటికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. నాణ్యత పరీక్ష కోసం పొట్టు తీసిన గింజలను తేమ శాతం 17 శాతం కన్నా తక్కువ ఉన్న పరిస్థితుల్లోనే నిర్ధారించాలి. ఇప్పటి వరకు కేంద్రం ఏ, బీ రకాలంటూ మద్దతు ధరలను ప్రకటించింది. సన్న రకాలను ప్రభుత్వం సేకరించేది కాదు. మార్కెట్లో ధర తక్కువగా ఉంటే దొడ్డు రకాల మాదిరిగానే సన్న రకాలను రైతులు విక్రయించుకునే పరిస్థితి ఉండేది. ఈ సీజన్‌లో తొలిసారి సన్నరకాలను ప్రభుత్వం కొనుగోలు చేస్తుండటంతో ఏర్పాట్లపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఇందులో సన్న రకాల సాగు ఎక్కువగా ఉండటంతో ధాన్యం సేకరణకు అవసరమయ్యే కేంద్రాల ఏర్పాటులో అధికారులు నిమగ్నమయ్యారు. సన్న రకాలకు ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నట్లు ప్రకటించడంతో వాటి సేకరణలో అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. నాణ్యతతో పాటు సన్నరకాలను సాగు చేసే రైతుల నుంచి ధాన్యం గుర్తించేందుకు సాంకేతికతను పాటించనున్నారు. ప్రభుత్వం 33 రకాల వరి ధాన్యాలను సన్నాలుగా గుర్తించింది. జిల్లాల వారీగా అక్కడి నేల, వాతావరణం, సాగు నీటి సౌకర్యం తదితర కారణాల ఆర్ఎన్ఆర్ రకాలు సాగు చేస్తున్నారు. వీటిని గుర్తించేందుకు ఈ సీజన్‌లో గ్రెయిన్‌కాలిపర్ (డయల్ మైక్రోమీటర్)ను ఉపయోగించనున్నారు. కేంద్రానికి రెండు పరికరాల చొప్పున ఇవ్వనున్నారు. ఈ యంత్రంతో గింజ పొడవు, వెడల్పు కొలుస్తారు. నిర్దేశిత ప్రమాణాల మేరకు ఉంటేనే కొనుగోలు చేస్తారు. ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలుగా ఏర్పాటు చేస్తున్నా.. కొనుగోలు చేసిన తర్వాత సంచులను సులువుగా గుర్తించేందుకు సన్నాల సంచులను ఎరుపు, దొడ్డురకాలను ఆకుపచ్చ దారంతో కుట్టేలా చర్యలు తీసుకుంటున్నారు.

# శ్రీశైలంలో దసరా మహోత్సవాలు

## సిద్ధిదాయిని అలంకారంలో శ్రీ భ్రమరాంబికాదేవి

నంద్యాల,అక్టోబర్11(తెలంగాణ వీణ):

శ్రీశైలంలో దసరా మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం నాటికి ఉత్సవాలు తొమ్మిదవరొజుకు చేరుకున్నాయి. మహోత్సవాల్లో భాగంగా సిద్ధిదాయిని అలంకారంలో శ్రీ భ్రమరాంబికాదేవి భక్తులకు దర్శనమిచ్చారు. దసరా మహోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయ రెడ్డి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి శ్రీ స్వామి అమ్మవారికి ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. అశ్వవాహనంపై ఆశీనులై పూజలందుకొనున్న అది దంపతులు.. రాత్రి క్షేత్ర పురవీధుల్లో శ్రీస్వామి అమ్మవారి గ్రామోత్సవం నిర్వహిస్తారు. కాగా ఎనిమిదో రోజు గురువారం భ్రమరాంబిక అమ్మవారు మహాగౌరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అత్యంత శాంతమూర్తిగా కొలువైన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. సాయంత్రం వాహనసేవలో భాగంగా మల్లికార్జునస్వామి, భ్రమరాంబికాదేవి నందివాహనంపై దర్శనమిచ్చారు. శ్రీశైలంలో భక్తుల రద్దీ పెరిగింది దసరా దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు కావడంతో మల్లన్న క్షేత్రం భక్తులతో కళ కళలడుతోంది. భక్తులు వేకువజామునుంచే పవిత్ర పాతాళగంగలో పుణ్య స్నానాలు ఆచరించి ఆలయ క్యూలైన్‌లలో.. కంపార్టుమెంట్లలో బారులు తీరారు. దీంతో శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి అమ్మవారి దర్శనానికి సుమారు 3 నుంచి 4 గంటల సమయం పడుతోంది. భక్తులు శ్రీస్వామివారికి రుద్రాభిషేకం అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు.

G9 TV తెలుగు
తెలంగాణ వీణ
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

# బౌలింగ్ వైఫల్యంతోనే తొలి టెస్ట్‌లో ఓటమి

# పాకిస్థాన్ కెప్టెన్ షాన్ మసూద్



బౌలింగ్ వైఫల్యంతోనే ఇంగ్లండ్‌తో తొలి టెస్ట్‌లో ఓటమిపాలయ్యామని పాకిస్థాన్ కెప్టెన్ షాన్ మసూద్ అన్నాడు. 556 పరుగుల భారీ స్కోర్ చేసినప్పుడు.. బౌలర్లు అండగా నిలవాల్సిందని అభిప్రాయపడ్డాడు. ముల్తాన్ వేదికగా శుక్రవారం ముగిసిన ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ ఇన్నింగ్స్ 47 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ ఘోర పరాజయంతో పాకిస్థాన్ అత్యంత చెత్త రికార్డ్‌ను తమ పేరిట లిఖించుకుంది. 147 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే మరే జట్టు నమోదు చేయని చెత్త రికార్డ్‌ను తమ ఖాతాలో వేసుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో 550 ప్లస్ రన్స్ చేసినా ఇన్నింగ్స్ తేడాతో ఓడిపోవడం టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే ఇదే తొలిసారి. ఆ అప్రతిష్టను పాకిస్థాన్ మూటగట్టుకుంది. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన షాన్ మసూద్ బౌలింగ్ వైఫల్యం తమ పతనాన్ని శాసించిందని చెప్పాడు. 'మనమంతా మూడో ఇన్నింగ్స్ వైఫల్యం గురించే మాట్లాడుతున్నాం. కానీ క్రికెట్ అనేది టీమ్ గేమ్. 550 పరుగుల భారీ స్కోర్ చేసినప్పుడు 10 వికెట్లు తీసి బౌలర్లు అండగా నిలవాల్సింది. కానీ మా బౌలర్లు అలా చేయలేకపోయారు. ఈ తప్పిదమే మా పతనాన్ని శాసించింది. తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్, బౌలింగ్ ఎలా చేయాలి?.. ఆధిక్యం ఎలా సాధించాలి? ఆ ఆధిక్యంతో మ్యాచ్‌ను ఎలా ముగించాలి? అనేవి ఇంగ్లండ్‌ను చూసి మేం నేర్చుకోవాల్సి ఉంది. 20 వికెట్లు పడగొట్టేందుకు వారు మార్గాలు కనుగొన్నారు. మా జట్టు ముందున్న అతిపెద్ద సవాల్ కూడా ఇదే. ప్రస్తుతం మేం సిరీస్ మధ్యలో ఉన్నాం. జట్టు మెంటాలిటీ గురించి మాట్లాడుకున్నాం. టెస్ట్ ఫార్మాట్ అత్యుత్తమైన ఫార్మాట్. మెరుగైన ప్రదర్శన చేసిన జట్టును విజయం వరిస్తోంది. పరుగులు చేయడం, వికెట్లు తీయడం విస్మరించలేనివి. 152/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో చివరి రోజు ఆటను కొనసాగించిన పాకిస్థాన్ మరో 68 పరుగులు మాత్రమే జోడించి రెండో ఇన్నింగ్స్‌లో 220 పరుగులకు ఆలౌటైంది. అఘా సల్మాన్(63), ఆమీర్ జమాల్(55 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించినా ఫలితం లేకపోయింది. ఆఖరి బ్యాటర్ అబ్రార్ అహ్మద్ జ్వరం కారణంగా బ్యాటింగ్‌కు రాలేదు. దాంతో అంపైర్లు పాకిస్థాన్ ఆలౌటైనట్లుగా ప్రకటించారు. ఇంగ్లండ్ బౌలర్లలో స్పిన్నర్ జాక్ లీచ్ నాలుగు వికెట్లు తీయగా.. గస్ అట్కిన్సన్, కార్సె రెండేసి వికెట్లు పడగొట్టారు. క్రిస్ వోక్స్‌కు ఓ వికెట్ దక్కింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 556 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసిన విషయం తెలిసిందే. అనంతరం ఇంగ్లండ్ తమ తొలి ఇన్నింగ్స్‌ను 823/7 రికార్డ్ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. హ్యారీ బ్రూక్(322 బంతుల్లో 29 ఫోర్లు, 3 సిక్స్‌లతో 317) ట్రిపుల్ సెంచరీతో చెలరేగగా.. జో రూట్(375 బంతుల్లో 17 ఫోర్లతో 262) రికార్డ్ డబుల్ సెంచరీతో సత్తా చాటాడు. దాంతో ఆ జట్టుకు 267 పరుగుల భారీ ఆధిక్యం దక్కింది. ఇంగ్లండ్ సాధించిన ఆధిక్యాన్ని కూడా పాకిస్థాన్ అందుకోలేకపోయింది. త్రిశతకంతో సత్తా చాటిన హ్యారీ బ్రూక్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

# రోహిత్ శర్మ అద్భుతంగా ఆడగలడు

రోహిత్ శర్మకు టాలెంట్ దేవుడిచ్చిన బహుమతి

టీమ్ఇండియా మాజీ

కెప్టెన్ ఎంఎస్ ధోని



భారత క్రికెట్ చరిత్రలోనే అంతర్జాతీయ వన్డేల్లో ఏకంగా మూడు డబుల్ సెంచరీలు చేసి చరిత్ర సృష్టించాడు కెప్టెన్ రోహిత్ శర్మ. 2007లో వన్డేల్లో అరంగేట్రం చేసిన రోహిత్.. మొదటి మూడు మ్యాచ్‌ల్లో మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసేవాడు. ఆ తర్వాత అతడి నాలుగో వన్డే మ్యాచ్ నుంచి జట్టులో ఓపెనర్‌గా ఆడిన మొదటి మ్యాచ్‌లోనే 93 బంతుల్లో 83 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రోహిత్ దూకుడు ప్రదర్శనతో భారత జట్టు 48 ఓవర్లలోనే 258 పరుగులు చేసి 3-1 తేడాతో సిరీస్‌ని దక్కించుకుంది. అయితే తాజాగా ఈ మ్యాచ్‌లో రోహిత్ ఆటతీరుని గుర్తు చేసుకున్నాడు టీమ్ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ. రోహిత్ శర్మకు టాలెంట్ దేవుడిచ్చిన బహుమతి అంటూ కొనియాడాడు. 'రోహిత్ శర్మ అద్భుతంగా ఆడగలడు. అతడి ఆటతీరుకి నేను చాలా సంతోషిస్తున్నాను. అతడికి టాలెంట్ దేవుడిచ్చిన బహుమానం. ఇలాంటి ఇన్నింగ్స్ ఆడటం రోహిత్‌కి చాలా అవసరం. జట్టులో గొప్ప స్థాయికి చేరుకోవడానికి ఇలాంటి ప్రదర్శన ఆత్మవిశ్వాసాన్నిస్తుంది. వ్యక్తిగతంగా అతడు ఆడే విధానానికి నేను చాలా ఆనందంగా ఉన్నాను. అప్పుడు రోహిత్, మనోజ్ తివారిలు జట్టులో ఓపెనర్లుగా ఉన్నారు. ఇద్దరిలో ఒకరు కచ్చితంగా దూకుడుగా ఆడేవాళ్లు ఉండాలనుకున్నాం. మనోజ్ అలాంటి ప్రదర్శన చేయలేదు. కాబట్టి రోహిత్ దాన్ని సవాలుగా తీసుకున్నాడు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఓపెనర్‌గా మంచి ప్రదర్శనలు ఇస్తున్నాడు' అంటూ ధోనీ రోహిత్‌ను ప్రశంసించాడు. కాగా రోహిత్ 265 వన్డే మ్యాచ్‌ల్లో 10,866 పరుగులు చేశాడు. ఇదిలా ఉండగా, హిట్‌మ్యాన్ తన 16ఏళ్ల కెరీర్‌లో ఎన్నో రికార్డులు నమోదు చేశాడు. వన్డే చరిత్రలో మూడు డబుల్ సెంచరీలు చేసిన ఏకైక ఆటగాడిగా నిలిచాడు రోహిత్. 2014లో శ్రీలంకతో జరిగిన వన్డేలో అత్యధిక స్కోర్(264) చేసి రికార్డు సృష్టించాడు. 2019 వన్డే ప్రపంచ కప్‌లో ఒకే ఎడిషన్‌లో ఐదు సెంచరీలు సహా అత్యధిక సెంచరీలు(7) సాధించాడు. 241 ఇన్నింగ్స్‌లోనే 10వేల పరుగుల మార్క్‌ని అందుకున్న రెండో ఆటగాడిగా నిలిచాడు రోహిత్. కాగా నవంబర్‌లో ఆస్ట్రేలియాతో జరగనున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ తొలి టెస్ట్‌కు రోహిత్ అందుబాటులో ఉండక పోవచ్చనే వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే.

# తొలి టి20లో నితీశ్ కు తుది జట్టులో చోటు



ఆడింది ఒకే ఒక్క ఐపీల్ సీజన్.. కానీ అదరగొట్టాడు.. ఆడుతున్నది రెండో అంతర్జాతీయ మ్యాచే.. కానీ దుమ్మురేపాడు.. టి20ల్లో బంతిని ఎలా కొట్టాలో చూపుతూ.. ఇన్నింగ్స్ గేర్ ఎలా మార్చాలో చెబుతూ.. చెలరేగిపోయాడు. ఇదంతా తెలుగు క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డి గురించి. కేవలం 21 ఏళ్లున్న ఈ కుర్రాడు బంగ్లాదేశ్ తో జరిగిన రెండో టి20లో ఎలాంటి బాదుడు బాదాడో అందరూ చూశారు. ఏడు సిక్సర్లతో విధ్వంసాన్ని రుచి చూపించాడు. ఏమాత్రం బెరుకు లేకుండా కళ్లు చెదిరే షాట్లతో బౌలర్లను బెంబేలెత్తించాడు. అటు అభిమానులను ఉర్రూతలూగించాడు. కుదురుకోవడానికి కొంత సమయం తీసుకున్నా.. బాదుడు మొదలెట్టాక తగ్గలేదు. అన్నీ చక్కటి క్రికెటింగ్ షాట్లే. అన్నీరకరకాల షాట్లే. నితీశ్ కుమార్ రెడ్డి 2024 ఐపీఎల్ సీజన్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున మంచి ప్రదర్శన చేశాడు. దీంతో ఆ వెంటనే జింబాబ్వే టూర్ కు ఎంపిక చేశారు. కానీ, గాయం కారణంగా ఆడలేకపోయాడు. అలా అప్పుడు మిస్ అయిన లక్.. ఇప్పుడు తన్నుకుంటూ వచ్చింది. బంగ్లాదేశ్ తో మూడు టి20ల సిరీస్ కు ప్రకటించిన జట్టులో నితీశ్ ఉన్నాడు. కానీ.. కూర్పు కారణంగా తుది జట్టులో ఆడించడం కష్టమే అయింది. ఇంతలో అనుకోని విధంగా ఆల్ రౌండర్ శివమ్ దూబె గాయపడ్డాడు. అతడి స్థానంలో మరో తెలుగు క్రికెటర్ తిలక్ వర్మకు చోటు దక్కినా.. అతడు జట్టుతో చేరేసరికి టైం పట్టింది. ఈ నేపథ్యంలోనే తొలి టి20లో నితీశ్ కు తుది జట్టులో చోటు దొరికింది. ఆ మ్యాచ్ లో మెరుగ్గా ఆడడంతో రెండో మ్యాచ్ లోనూ అవకాశం ఇచ్చారు.రెండో టి20లో నితీశ్ స్థానంలో తిలక్ వర్మను ఆడిస్తారని అందరూ భావించారు. జట్టు మేనేజ్ మెంట్ విన్నింగ్ ఎలెవెన్ ను మార్చకూడదని భావించిందో ఏమో..? నితీశ్ కు మరో అవకాశం ఇచ్చింది. దీనిని అతడు రెండు చేతులా సద్వినియోగం చేసుకున్నాడు. నమ్మకాన్ని నిలబెట్టాడు. కాగా, రియాన్ పరాగ్, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్ వంటి ఆటగాళ్లు ఉన్నప్పటికీ నితీశ్ ను అత్యంత కీలకమైన నాలుగో స్థానంలో బ్యాటింగ్ కు పంపింది టీమ్ మేనేజ్ మెంట్. అతడు దీనికి సంపూర్ణ న్యాయం చేశాడు. జట్టులో గొప్ప బ్యాటర్ ఆడే స్థానంలో బ్యాటింగ్ దిగినా ఒత్తిడికి గురికాలేదు. ఇక నితీశ్ బ్యాటింగ్ పై ఎంత చెప్పినా తక్కువే. బంగ్లా సీనియర్ ఆటగాడు మహ్మదుల్లా బౌలింగ్ లో లాంగాన్‌లో సిక్స్ కు లాఫ్ట్, స్పిన్నర్ రిషాద్ బౌలింగ్ లో లాంగాఫ్ లోకి మరో లాఫ్ట్, తర్వాత స్లాగ్ స్వీప్ తో లాంగాన్ లోకే సిక్స్.. పేసర్ ముస్తాఫిజుర్ ఆఫ్ కటర్ ఫ్లాట్ సిక్స్ ఇలా చెలరేగిపోయాడు. టీమ్ ఇండియాకు పేస్ బౌలింగ్ ఆల్ రౌండర్ల కొరత ఉంది. శివమ్ దూబె వంటి వారున్నా అతడి బౌలింగ్ లో పేస్ ఉండరు. 125 కిలోమీటర్లకు మించి వేగం కష్టమే. హార్దిక్ పాండ్యా మాత్రం 140 కిలోమీటర్లకు పైగా వేగంతో బంతులు వేయగలడు. కానీ, హార్దిక్ కు గాయాల బెడద ఉంది. ఈ నేపథ్యంలో నితీశ్ కాబోయే సూపర్ స్టార్ లా కనిపిస్తున్నాడు. బౌలింగ్ లో బుధవారం నాటి మ్యాచ్ లో 2 వికెట్లు తీసిన అతడు ఆకట్టుకున్నాడు. ప్రత్యేకించి 135 కిలోమీటర్ల వేగంతో బంతులేశాడు. దీంతోనే నితీశ్ కు మంచి భవిష్యత్ ఉందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# ప్రయోగాలకు సిద్ధమైన సూర్యకుమార్

## మూడో టీ20లో కీలక మార్పులు చేసే అవకాశం


భారత్, బంగ్లాదేశ్ మధ్య టీ20 ఇంటర్నేషనల్ సిరీస్‌లో చివరి మ్యాచ్ హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ ప్లేయింగ్-11లో కొన్ని మార్పులు చేయవచ్చు. భారత్ వరుసగా రెండు మ్యాచ్‌లు గెలిచి సిరీస్‌ని కైవసం చేసుకుంది. ఇప్పుడు బంగ్లాదేశ్‌ను క్లీన్‌స్వీప్ చేయడంపైనే ఆ జట్టు దృష్టి ఉంది. భారత్ సిరీస్‌ని చేజిక్కించుకుంది. కాబట్టి సూర్యకుమార్ కొన్ని ప్రయోగాలు చేసేందుకు సిద్ధమయ్యాడు. మూడో టీ20 మ్యాచ్‌లో వికెట్‌కీపర్ బ్యాట్స్‌మెన్ సంజూ శాంసన్‌ను తొలగించవచ్చు. సంజూ శాంసన్ ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో బ్యాటింగ్ చేశాడు. కానీ, భారీ ఇన్నింగ్స్ ఆడడంలో విజయం సాధించలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో 29 పరుగులు చేసి అవుటయ్యాడు. అదే సమయంలో రెండో టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లో శాంసన్ 10 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ శాంసన్ ఓపెనర్‌గా వచ్చాడు. ఇటువంటి పరిస్థితిలో, అతన్ని చివరి మ్యాచ్‌లో ప్లేయింగ్ -11 నుంచి తొలగించవచ్చు. అతని స్థానంలో జితేష్ శర్మకు అవకాశం లభించవచ్చు అని తెలుస్తోంది. యువ ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా ఈ మ్యాచ్‌లో అరంగేట్రం చేయవచ్చు. అర్ష్‌దీప్ సింగ్ స్థానంలో అతనికి ప్లేయింగ్-11లో అవకాశం ఇవ్వవచ్చు. చివరి మ్యాచ్‌లో అర్ష్‌దీప్‌కు విశ్రాంతి ఇవ్వవచ్చు. మయాంక్ యాదవ్ ఇప్పటివరకు కేవలం 2 టీ20 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. అతనికి విశ్రాంతి ఇవ్వకపోవచ్చు. ఇది కాకుండా, వరుణ్ చక్రవర్తికి విశ్రాంతి ఇవ్వబడుతుందని భావించలేదు. ఎందుకంటే, అతను మూడేళ్ల తర్వాత జట్టులోకి తిరిగి వచ్చిన తర్వాత అద్భుతంగా ప్రదర్శన ఇచ్చాడు. ప్లేయింగ్ ఎలెవన్‌లో మార్పు ఉండవచ్చు. వాషింగ్టన్ సుందర్‌కు విశ్రాంతి లభించవచ్చు. అతని స్థానంలో ఇప్పటి వరకు బెంచ్‌లో ఉన్న తిలక్ వర్మను తీసుకోవచ్చు. నితీష్ రెడ్డి, హార్దిక్ పాండ్యా, రియాన్ పరాగ్ జట్టులో కొనసాగడం ఖాయంగా కనిపిస్తోంది.భారత్ ప్రాబబుల్ ప్లేయింగ్-11..అభిషేక్ శర్మ, నితీష్ రెడ్డి, సూర్యకుమార్ యాదవ్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), రింకు సింగ్, హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ, ర్యాన్ పరాగ్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా, మయాంక్ యాదవ్.



# బాబర్, షాహిన్ అఫ్రిదీ మధ్య తారా స్థాయికి చేరిన విభేదాలు

## పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజామ్, స్టార్ పేసర్ షాహిన్ అఫ్రిదీ మధ్య విభేదాలు తారా

స్థాయికి చేరినట్లు తెలుస్తోంది. ఈ ఇద్దరి కారణంగా పాకిస్థాన్ క్రికెట్ టీమ్ డ్రెస్సింగ్ రూమ్ రెండు వర్గాలుగా చీలినట్లు గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఆటగాళ్ల గొడవల కారణంగానే పాకిస్థాన్ జట్టు దారుణ పరాజయాలను మూటగట్టుకుంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ విమర్శలను పాకిస్థాన్ మేనేజ్‌మెంట్ ఎప్పటికప్పుడూ తిప్పికొడుతున్నా.. ఆటగాళ్లు మాత్రం మైదానంలోనే గొడవకు దిగుతున్నారు. తాజాగా ఇంగ్లండ్‌తో ముగిసిన తొలి టెస్ట్‌లోనూ షాహిన్ అఫ్రిదీ, బాబర్ ఆజామ్ గొడవపడినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా షాహిన్ అఫ్రిదీ.. బాబర్ ఆజామ్ బ్యాటింగ్ వైఫల్యాన్ని ప్రస్తావిస్తూ ఎగతాళి చేసినట్లు ఓ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వీడియోలో షాహిన్ అఫ్రిది.. బాబర్ ఆజామ్‌ను ఉద్దేశించి జింబూ, జింబూ అని గట్టిగా అరుస్తున్నాడు. జింబూ అనేది బాబర్ ఆజామ్‌కు అతని హేటర్స్ పెట్టిన పేరు. బాబర్ ఆజామ్ పసికూన జట్లపైనే పరుగుల మోత మోగిస్తాడని, జింబాబ్వే వంటి చిన్నదేశాలపై మాత్రమే సెంచరీలు సాధిస్తాడని, బలమైన జట్లపై దారుణంగా విఫలమవుతాడనే అభిప్రాయం ఉంది. ఈ క్రమంలోనే కొందరు నెటిజన్లు బాబర్ ఆజామ్‌ను జింబూ అనే నిక్ నేమ్‌తో ఎగతాళి చేస్తారు. సోషల్ మీడియా వేదికగా బాబర్ ఆజామ్‌ను ట్రోల్ చేసేందుకు ఈ పదాన్ని వినియోగిస్తారు. అయితే ఈ పదాన్ని తాజాగా షాహిన్ అఫ్రిదీ వాడటం చర్చనీయాంశమైంది. ఇంకా పాకిస్థాన్ డ్రెస్సింగ్ రూమ్‌లో




GS9TV తెలుగు

తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారధి గా ప్రదర్శింపబడుతున్న

GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు

అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు

8328209811

9703024024




**నువ్వు కేక.. అలియాకు రష్మిక కితాబు**

# జిగ్రాలో నీ నటన అమోఘం



బాలీవుడ్ నటి అలియాభట్ పై నటి రష్మిక ప్రశంసల వర్షం కురిపించారు. యాక్టింగ్‌లో అలియా టాలెంట్, కథల ఎంపికను ఆమె మెచ్చుకున్నారు. విభిన్నమైన కథలను తరచూ ప్రేక్షకులకు అందిస్తున్నందుకు ధన్యవాదాలు చెప్పారు. ఈ మేరకు తాజాగా ఇన్‌స్టా స్టోరీస్ వేదికగా పోస్ట్ పెట్టారు. అలియా భట్, వేదాంగ్ నటించిన 'జిగ్రా' చూశా. సినిమా అద్భుతంగా ఉంది. నటీనటులు, చిత్రబృందాన్ని గట్టిగా హత్తుకుని మెచ్చుకోకుండా ఉండలేకపోయా. అలియా.. నువ్వు మాకు దొరకడం ఓ వరం. నీ టాలెంట్‌ని చూసే అవకాశం మాకు ఇచ్చినందుకు థాంక్యూ. వేదాంగ్ నువ్వు మరెన్నో చిత్రాలు నటిస్తే చూడాలనుకుంటున్నా. రాహుల్.. నువ్వు నన్నెంతో సర్‌ప్రైజ్ చేశావు. నీకు, 'జిగ్రా'లో నువ్వు పోషించిన మత్తు పాత్రకు చాలా వ్యత్యాసం ఉంది. వాసన్ బాలా.. మేకింగ్ చాలా బాగుంది. ఇంకెన్నో విషయాలు చెప్పాలని ఉంది. చిత్రబృందం మొత్తానికి నా అభినందనలు అని రష్మిక రాసుకొచ్చారు. బాలీవుడ్ నటీనటులు అలియాభట్ , వేదాంగ్ రైనా ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'జిగ్రా' యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకున్న ఈ చిత్రానికి వాసన్ బాలా దర్శకత్వం వహించారు. కరణ్ జోహార్ నిర్మాత. తమ్ముడు కోసం అక్క చేసే పోరాటం నేపథ్యంలో ఇది సిద్ధమైంది. శుక్రవారం ఈ సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చింది. సినీ తారల కోసం ముంబయిలో 'జిగ్రా' స్పెషల్ షో వేశారు. దీనికి రష్మిక హాజరైన విషయం తెలిసిందే. ఏషియన్ సురేశ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రానా తెలుగులో ఈ చిత్రాన్ని విడుదల చేశారు. సినిమా విడుదల సందర్భంగా మహేశ్‌బాబు చిత్రబృందానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు.



# దేవర-2 మరికొందరు బాలీవుడ్ స్టార్స్

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'దేవర'ఇటీవల విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. దీంతో దీని సీక్వెల్‌కు సంబంధించిన అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా ప్రచారంలో భాగంగా దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'దేవర2' గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఈ సీక్వెల్‌లో మరికొందరు బాలీవుడ్ స్టార్స్ ఉండే అవకాశం ఉందన్నారు. ఇది జరుగుతుందో, లేదో నాకు తెలియదు కానీ.. 'దేవర2'లో రణ్‌వీర్ సింగ్, రణ్‌బీర్ కపూర్ ఉంటే బాగుంటుంది. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. ఇది జరుగుతుందో, లేదో తెలియకుండా నేను ఎక్కువ వివరాలు పంచుకోకూడదు. తెలుగు, తమిళ ఇండస్ట్రీలకు చెందిన నటీనటుల పేర్లు చెబితే ఇప్పటినుంచే ఊహాగానాలు మొదలవుతాయి. 'దేవర2'లో అతిథి పాత్రలు కూడా ఉంటాయి. అవి సినిమాలో చాలా కీలకమైనవి. అతి త్వరలోనే వాటి వివరాలు ప్రకటిస్తాను అని కొరటాల శివ అన్నారు.'దేవర 2'పై కొరటాల ఎప్పటికప్పుడు అంచనాలు పెంచేస్తున్నారు. మొదటిభాగం కంటే రెండోభాగం చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని ఇటీవల వెల్లడించారు. పార్ట్ 1లో చూసింది 10 శాతమేనని.. రెండో భాగంలో 100శాతం చూస్తారన్నారు. ప్రతీ పాత్రలో ట్విస్ట్ ఉంటుందని చెప్పారు .ఎన్టీఆర్ కూడా ఈ సీక్వెల్ గురించి మాట్లాడుతూ.. మొదటి భాగం విజయం సాధించడంతో తమ బాధ్యత మరింత పెరిగిందన్నారు. 'దేవర' కంటే దాని సీక్వెల్ ఇంకా బాగుంటుందన్నారు.




# స్వయంభూ సెట్‌లో.. ఆయుధపూజ

నిఖిల్ కథానాయకుడిగా భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'స్వయంభూ'. ఠాగూర్ మధు సమర్పణలో భువన్, శ్రీకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సోషియో ఫాంటసీ కథాంశంతో ఇది సిద్ధమవుతోంది. భారీ బడ్జెట్‌తో ప్రతిష్ఠాత్మకంగా చిత్రబృందం దీనిని రూపొందిస్తోంది. దేవీ నవరాత్రులను పురస్కరించుకొని తాజాగా ఈ సినిమా సెట్‌లో ఆయుధ పూజ నిర్వహించారు. సినిమాలో ఉపయోగిస్తోన్న ఆయుధాలన్నింటికీ పూజ చేశారు. దీనికి సంబంధించిన స్పెషల్ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. దసరా శుభాకాంక్షలు తెలియజేసింది.




# రొటీన్ కథల నుంచి బయటపడని శ్రీనువైట్ల

## విశ్వం మూవీలో కనిపించని కొత్తదనం

నటుడు గోపీచంద్.. దర్శకుడు శ్రీను వైట్ల ఇద్దరూ కొన్నాళ్లుగా వరుస పరాజయాలతో సతమతమవుతున్న క్రమంలో... ఇప్పుడీ ఇద్దరూ కలిసి విజయమే లక్ష్యంగా 'విశ్వం'తో విజయదశమి బరిలో నిలిచారు. ఇది వీళ్ల కాంబోలో తొలి సినిమా. ఇప్పటికే దీనిపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. అసలు కథేంటంటే.. జలాలుద్దీన్ ఖురేషి (జిషు సేన్) కరుడుగట్టిన ఐఎస్ఐ టెర్రరిస్ట్. సంజయ్ శర్మ అనే మారుపేరుతో భారత్‌లో నివసిస్తూ.. విద్యా వ్యవస్థ ముసుగులో విద్యార్థుల్ని తీవ్రవాదులుగా తయారు చేస్తుంటాడు. వాళ్ల సాయంతో పెద్ద ఎత్తున మారణహోమం సృష్టించి భారత్‌ను నాశనం చేయాలని ప్రణాళిక రచిస్తుంటాడు. దీనికోసం కేంద్రమంత్రి సీతారామరాజు (సుమన్) సోదరుడైన బాచిరాజు (సునీల్) సాయం తీసుకుంటాడు. కానీ, తన ఉగ్రచర్యల సంగతి సీతారామరాజుకు తెలియడంతో బాచిరాజుతో కలిసి అతన్ని జలాలుద్దీన్ కిరాతకంగా చంపేస్తాడు. ఈ హత్యను దర్శన అనే ఓ చిన్న పాప చూస్తుంది. దీంతో ఆ పాపను కూడా చంపాలని బాచిరాజుతో చెప్పి ఓ పని మీద కశ్మీర్‌కు వెళ్తాడు










Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written